జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 12 సంచిక 90 విశాఖపట్నం మంగళవారం 15, డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00


## ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పర్యటన

- పోలవరం నుంచి 2022 ఖరీఫ్‌కు సాగునీరు
- సమీక్షా సమావేశంలో సీఎం ప్రకటన
- పోలవరం ఎత్తు ఒక్క మిల్లీమీటరు కూడా తగ్గడంలేదన్న సీఎం
- దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.
- ఉన్నది లేనట్టు, లేని ఉన్నట్టు చెప్తున్నారన్న ముఖ్యమంత్రి



అమరావతి, ప్రజాపాలన: పోలవరం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. ఎఫ్ఆర్ఎల్ లెవల్ 45.72 మీటర్లు, టీబీఎల్ 55 మీటర్లు ఉంటుందని అధికారులు స్పష్టీకరణ ఈ ఎత్తుమేరకు స్పిల్‌వే కూడా నిర్మాణం అయ్యిందన్న నిర్మాణదారులు. ఎత్తు తగ్గించబోవడం లేదని స్పష్టం చేసిన పీపీఏ మెంబర్ సెక్రటరీ. ప్రాధాన్య క్రమంలో పునరావాస కార్యక్రమాలు చేస్తామన్న సీఎం. మొదటగా 41.5 మీటర్ల మేర నీరు నిల్వ ఉన్నప్పుడు ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో పునరావాస పనులు. దీనికోసం సుమారు రూ.3330 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా, దశలవారీగా




45.72 మీటర్ల వరకూ నీటిని నిల్వను పెంచుకుంటూ పోతాం. ఆమేరకు సన్నద్ధంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశం. వచ్చే ఫిబ్రవరి, మార్చినాటికి ఈ పునరావాసపనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు. 2022 ఖరీఫ్ కల్లా సాగునీరు ఇవ్వాలన్న సీఎం. 2021 డిసెంబర్‌కల్లా దీనికోసం పనులు పూర్తిచేయాలి. చిన్నచిన్న ఇబ్బందులను అధిగమించడానికి మిగిలిన రెండు మూడు నెలల సమయం పనికివస్తుంది. మళ్లీ జూన్ నుంచి గోదావరిలో నీళ్లు వస్తాయి. ఈలోగా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలి. ఎక్కడ పొరపాటు జరిగినా పనులు మళ్లీ ఒక సీజన్ ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందన్న ముఖ్యమంత్రి. అందుకనే పనులు ముమ్మరంగా జరగాలి. మే నెలాఖరు నాటికి స్పిల్‌వే, స్పిల్ ఛానల్ పనులు సంపూర్ణంగా పూర్తికావాలి, అదే సమయానికి కాఫర్ డ్యాంలో ఉన్న ఖాళీలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే మెయిన్ డ్యాం పనులు చురుగ్గా ముందుకుసాగుతాయన్నారు ముఖ్యమంత్రి. జలవిద్యుత్ ప్రాజెక్టు పనులు కూడా అదే సమయంలో ముందుకు సాగాల్సి ఉంటుంద న్నారు. పోలవరం నిర్మాణంలో అత్యంత కీలకమైన ఈ పనులన్నీ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలి. పోలవరం డ్యాం ఎత్తుతగ్గింపుపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్న సీఎం. ఒక్క మిల్లీమీటరు కూడా డ్యాం ఎత్తు తగ్గించడంలేదన్న సీఎం

6లో...

## దురాక్రమణలతో ఒప్పందాలకు తూట్లు



న్యూఢిల్లీ (ప్రజాపాలన) : లడఖ్‌లోని ఎల్ఏసీ వద్ద కొనసాగుతున్న ప్రతిష్టంభన, ఎలాంటి హెచ్చరికలు లేకుండా దురాక్రమణలకు తెగబడుతున్న చైనాపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ పరోక్షంగా నిప్పులు చెరిగారు. అమలులో ఉన్న ఒప్పందాలు ఏ విధమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయనడానికి ఇలాంటి ఘటనలే తార్కాణాలని అన్నారు. 'మన హిమాలయన్ ఫ్రాంటియర్స్‌లో ఎలాంటి హెచ్చరికలు లేకుండా దురాక్రమణలకు తెగబడుతుండటం చూస్తే ప్రపంచం ఏవిధంగా మార్పులకు గురవుతోందో, అమలులో ఉన్న ఒప్పందాలు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయో అవగతమవుతుంది. ఇది హిమాలయాలకే పరిమితం కాదు, ఇండో-పసిఫిక్ విషయంలోనూ ఇలాంటివి చోటుచేసుకుంటున్నాయి' అని రాజ్‌నాథ్ అన్నారు. ఫిక్కీ వార్షిక సదస్సులో రాజ్‌నాథ్ సోమవారంనాడు ప్రసంగిస్తూ... భారత సైనికులు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలను కొనియాడారు. 'లడఖ్‌లోని ఎల్ఏసీ వద్ద భారీ సాయుధ బలగాల మోహరింపు వంటి పరీక్షాకాలంలో మన బలగాలు అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తున్నాయి. ఎంతో శౌర్యపరాక్రమాలు చూపించి పీఎల్ఏతో (చైనా బలగాలు) తలబడుతూ వారికి వెనక్కి నెడుతున్నాయి' అని రాజ్‌నాథ్ తెలిపారు. ఉగ్రవాదానికి పెద్దన్న పాకిస్థాన్ అని రాజ్‌నాథ్ మండిపడ్డారు. మనం సరిహద్దు ఉగ్రవాద బాధితులమని, ఎవరి మద్దతు లేనప్పుడు కూడా ఒంటరిగా ఉగ్రవాదంపై పోరుసాగిస్తూ వచ్చామని, అనంతరం కాలంలో ఉగ్రవాద పెద్దన్నతో మనం పోరాడుతున్న విషయం ప్రపంచమంతా గ్రహించిందని చెప్పారు. రైతుల ఆందోళనపై మాట్లాడుతూ, కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలు రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే తీసుకొచ్చామని చెప్పారు. కరోనా మహమ్మారి వల్ల వచ్చే ప్రతికూల అంశాలను వ్యవసాయ రంగం నివారించగలిగిందని, కరోనా సమయంలోనూ తట్టుకొని నిలబడిందని రాజ్‌నాథ్ చెప్పారు. రైతాంగం తిరోగమన దిశకు వెళ్లే ఏ చర్యనూ తమ సర్కార్ తీసుకోదని, రైతులతో చర్చలు జరిపేందుకు, వారి మనోభావాలను తెలుసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని అన్నారు.

## జనవరి 9న జగనన్న అమ్మఒడి రెండో విడత ఆర్థిక సాయం

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్
- ఈ నెల 16న లబ్దిదారుల జాబితా ప్రదర్శన
- షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి




సచివాలయం, డిసెంబర్ 14 : 2020-21 ఏడాదికి గానూ వచ్చే నెల (జనవరి) 9వ తేదీన జగనన్న అమ్మ ఒడిపథకం రెండో విడత ఆర్థిక సాయం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందివ్వనున్నట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. రెండో ఫేజ్ చెల్లింపుల్లో భాగంగా షెడ్యూల్ ను మంత్రి ప్రకటించారు. ఇప్పటికే పాఠశాలల్లో అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్లు నమోదుచేపట్టామన్నారు. ఈనెల 16న అర్హుల జాబితాను వార్డు, గ్రామ సచివాలయల్లో ప్రదర్శనకు పెడతామన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డురాకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి... జగనన్న అమ్మఒడి పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదువుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ పథకం కింద రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు, ఎయిడెడ్ అన్ ఎయిడెడ్, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువే విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేస్తామన్నారు. ఇప్పటికే జగనన్న అమ్మ ఒడి పథకం కింద మొదటి విడతగా 43,54,600లపైగా లబ్ధిదారులకు రూ.6.336 కోట్లు అందజేశామన్నారు. 2020-21 ఏడాదికి గానూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా, పారదర్శకంగా...అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందన్నారు. ఇప్పటికే అర్హులైన విద్యార్థులు తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 10 తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. ఈ నెల 20 వరకూ ఈ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

### పాదర్శకంగా 'జగనన్న అమ్మ ఒడి' అమలు

అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పేర్లను నమోదు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబరు, రేషన్ కార్డు అందజేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కులం, ప్రాంతం, వివక్ష లేకుండా ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. వచ్చే నెల(జనవరి)9వ తేదీన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిచేతుల మీదుగా జగనన్న అమ్మఒడి రెండో విడత ఆర్థికసాయం అందజేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం షెడ్యూల్ రూపొందించామన్నారు. 1) 10.12.2020 నుంచి 20.12.2020 అర్హులై విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల పేర్ల నమోదు 2) 16.12.2020 అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకుల జాబితాలను వార్డు సచివాలయాలు, గ్రామ సచివాయల్లో ప్రదర్శన 3) 19.12.2020 ప్రదర్శనకు ఉంచిన జాబితాలో తప్పొప్పుల సవరణ అనంతరం అదే రోజు సాయంత్రం 6 గంటలకు అమ్మ ఒడి పోర్టల్ ప్రదర్శన 4) 20.12.2020 నుంచి 24.12.2020 సంబంధిత పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లతో పాటు వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది చే సవరించిన జాబితా పరిశీలన 5) 26.12.2020 తుది సవరణ అనంతరం జాబితాలను వార్డు, గ్రామ సచివాలయాల్లో ప్రదర్శన 6) 27.12.2020 నుంచి 28.12.2020 తుది సవరణ జాబితాలను గ్రామ, వార్డు సభల్లో ఆమోదం 7) 29.12.2020 గ్రామ సభల ద్వారా ఆమోదం పొందిన జాబితాలను ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లచే ఆన్ లైన్లో పొందుపర్చుట, 8) 30.12.2020 ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ద్వారా వచ్చిన ఫైనల్ జాబితాలను ఆయా జిల్లా డీఈవోలు.. కలెక్టర్లకు పంపుట, 9) 30.12.2020 ఫైనల్ జాబితాలను జిల్లా కలెక్టర్ల ఆమోదం తెలుపుట ఎటువంటి అవకతవకులకు, అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్నాయని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

### ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

అమరావతి (ప్రజాపాలన) : ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు మరోసారి చుక్కెదురైంది. హెబియస్ కార్పస్ పిటిషన్, ఏపీలో జరుగుతోన్న ఉద్యమాలపై ఏపీ హైకోర్టు విచారించింది. రాష్ట్రంలో రాజ్యాంగ విచ్ఛిన్నం జరిగిందా లేదా అనే విచారణను పునర్ పరిశీలించాలని ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఈ పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఏపీలో జరుగుతోన్న ఉద్యమాలకు అనుమతులు.. పోలీస్ రక్షణపై న్యాయవాది ప్రణతి వాదనలు వినిపించారు. ఎప్పటి నుంచో జరుగుతోన్న అమరావతి ఉద్యమానికి అనుమతివ్వడం లేదని, మూడు రాజధానుల కోసం ఆందోళన చేసేవారికి అనుమతులిచ్చారని న్యాయవాది, ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అయితే మూడు రాజధానుల శిబిరానికి ఎలా అనుమతిచ్చారని హైకోర్టు ప్రశ్నించింది. తాము వస్తుంటే శిబిరంలో వాళ్లు నల్లబ్యాడ్జీలు చూపిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులు తెలిపారు. ఈ అంశంలో కలెక్టర్, పోలీసులకు నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా.. సంయమనంతో వ్యవహరిస్తున్నామని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.




# రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు జీవోను వెంటనే రద్దు చేయాలి

విజయవాడ ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు జీవోలు ఇచ్చి జర్నలిస్ట్ యూనియన్ల హక్కులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక జాబ్ ధర్నా చౌక్ లో ఏపీయూడబ్ల్యూజే కృష్ణ అర్బన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహించే యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో స్థానం లేకుండా చేయడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. సుమారు రెండున్నరేళ్లుగా సమాచార శాఖ అధికారులు అక్రిడేషన్లు ఇవ్వలేక పాత అక్రిడిటేషన్లు కొనసాగించడం అనేది గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించిన ఒక్క బెనిఫిట్ కూడా ఈ కొత్త ప్రభుత్వం చేయలేదని అనేక సార్లు కలిసి అధికారులకు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదని ఆయన విమర్శించారు. హెల్త్ కార్డు, బీమా సౌకర్యాల అమలు కూడా సక్రమంగా లేదని ఆయన విమర్శించారు.జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కి ఎంత నిధులు వచ్చాయో సమాచార శాఖ అధికారులు లెక్కలు బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత వెల్ఫేర్ ఫండ్ కి డబ్బు కట్టాలని యూనియన్ ని అధికారులు ఎప్పుడూ అడగలేదని ఆయన తెలిపారు. కానీ డబ్బు కట్ట లేదనే సాకుతో ఆరు అప్లికేషన్లు అధికారులు పెండింగ్ లో పెట్టడం అన్యాయమని ఆయన అన్నారు. ప్రస్తుతం సంక్షేమ నిధి ఎంత ఉందో వెల్లడించాలని డిమాండ్ చేశారు.చిన్న పత్రికలను సపోర్ట్ చేయాల్సిన ప్రభుత్వమే వాటిని విస్మరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను నిజంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేది నిజంగా చిన్న పత్రిక లేనని ఆయన చెప్పారు. చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ల లో కోత వేయాలనే ప్రభుత్వ ఆలోచన సరైనది కాదని ఆయన అన్నారు. గత కొంతకాలంగా ఐఅండ్ పిఆర్ డిపార్ట్మెంట్ పూర్తిగా నిద్రపోతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళనీయకుండా సమాచార శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. పాత హక్కులను రక్షించుకోవడానికి ఉద్యమం చేయాల్సి రావడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి జర్నలిస్టులకు సంబంధించిన ప్రతి ప్రయోజనం కూడా ఏపీయూడబ్ల్యూజే పోరాటాలతోనే సాధించామని ఆయన గుర్తు చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టులకు భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఏపీయూడబ్ల్యూజే ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసన, ధర్నా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అనుకూలంగా సానుకూలమైన నిర్ణయాలతో రాకపోతే త్వరలో రాష్ట్ర స్థాయిలో మరో ఆందోళనకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని చెప్పారు. చిన్న పత్రికలకు ప్రకటనలు ఇవ్వకుండా, అక్రిడేషన్లు తగ్గించే ప్రయత్నాన్ని ఆయన ఖండించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు, బీమా సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే కృష్ణ అర్బన్ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షత వహించగా ఎపియుడబ్ల్యుజె ఉపాధ్యక్షులు కంచల జయరాజ్, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ రాజు చలపతిరావు, ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకుడు ఎస్ కె బాబు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు,దాసరి నాగరాజు, రామారావు, విజయవాడ చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు ఎంవి సుబ్బారావు, మురళి, ఏ ఎన్ ఎస్ న్యూస్ రంగారావు, నీలి మేఘం శ్రీనివాస్, నగర భేరి జగదీష్, తదితరులు ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు వేణు మాధవ్, కాంగ్రెస్ నాయకులు బేకింగ్ తదితరులు ధర్నా కు సంఘీభావం తెలియజేసి ప్రసంగించారు.



## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం

జగ్గయ్యపేట –(ప్రజాపాలన):జగ్గయ్యపేట పట్టణంలో జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గద్దం రాంబాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి,వాటికి చైర్మన్లు,డైరెక్టర్లను నియమించి విజయవాడలో భారీ ఎత్తున ప్రమాణస్వీకారం కోసం ఏర్పాట్లు చేయడం తనకెంతో ఆనందంగా ఉందని,అదేవిదంగా జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు రెండు దశాబ్దాల పైగా చిరకాల కోరిక గా ఉన్న కృష్ణా జలాలను స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కృషితో ప్రజలు కు అందించారని,గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను పేదలకు 25వ తేదీన ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారని,జగ్గయ్యపేట పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని,వారికి బీసీ సంక్షేమ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.




## తనిఖీలో 30 వాహనాలు సీజ్ చేసిన మోటర్ వేహికల్ ఇన్స్ పెక్టర్ సిద్దిక్



షేర్ మహ్మద్ పేట –(ప్రజాపాలన): జగ్గయ్యపేట మండలంలో షేర్ మహ్మద్ పేట హైవే పై జగ్గయ్యపేట మోటర్ వేహికల్ ఇన్స్ పెక్టర్ ఎండియల్ సిద్దిక్ వాహనాలను తనిఖీలు చేసారు.కృష్ణాజిల్లా రవాణా శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ వరకు వాహనాల తనిఖీలు చేయడం జరుగుతుందని జగ్గయ్యపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిద్దిక్ తెలియజేశారు.గత రెండు రోజుల నుంచి ఇప్పటికే రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రాంతంలో నిభందనలు పాటించని ముప్పై వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ వాహనాల తనిఖీలో వాహనదారులు నిర్లక్ష్య వైఖరి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,సరైన రోడ్డు భద్రతల నిబంధనలు పాటించక పోవడం మూలానా వాహనదారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.దీని వల్ల ప్రమాదాలు జరుతున్నాయని,రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద టాక్సీ ప్లేట్ వాహనదారులు సరిహద్దు అనుమతులు తీసుకోకుండా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నారని,అదేవిధంగా ఓన్ ప్లేట్ కారు ఓనర్ లు టాక్సీలుగా కిరాయిలు తిప్పు తున్నారని,ఇప్పటికే కరోనా నిబంధనలను పాటించడంలేదని,వాహనాల అతి వేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు.వీటిని దృష్టిలో పెట్టుకొని ఈనెల 20 వ తేది వరకు జరిగే తనిఖీల్లో రోడ్డు భద్రత పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జగ్గయ్యపేట మోటార్ వెహికల్ సిద్దిక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులు తీవ్ర గడ్డు పరిస్థితుల్లో ఉన్నారు:సౌమ్య




కంచికచర్లడిసెంబర్14ప్రజాపాలన:కంచికచర్ల మండ లం కీసర గ్రామం లో ఇటీవల నివర్ తుఫాన్ కారణం గా దెబ్బతిన్న పంటలను రైతులు, దేశం నాయకులతో కలిసి మాజీ మంత్రి దేవినేని ఉమామ హేశ్వరరావు, మాజీశాసనసభ్యురాలుతంగిరాలసౌమ్య పరిశీలించారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ18వ తేదీ జరిగే మంత్రి మండలి సమావేశంలో రైతులు చెప్పే బాధలు వినండనిసలహాఇచ్చారు.ధాన్యం కొనేదిక్కు లేక రైతులు దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. రైతులు తీవ్ర గడ్డు పరిస్థితుల్లో ఉన్నారు రైతు భ రోసా కేంద్రాల్లో సమధానం చెప్పే దిక్కులేదన్నారుప్ర భుత్వ నిర్లక్ష్యవైఖరి వల్ల రైతులుతీవ్రంగా నష్టపోయా రన్నారు. కౌలు రైతాంగం ఆవేదన పట్టించుకోరా సుమా రు 8 లక్షల రేషన్ కార్డుల తొలగింపుకు ప్రభుత్వం రం గం సిద్ధం చేస్తుందనితెలిపారు.ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసారు వేలాది, లక్షలాది మంది వాలంటీర్లు సచివాలయ ఉద్యోగులు ఏంచేస్తున్నట్టుని ప్రశ్నించారు. సచివాల యాల్లో రైతు భరోసా కేంద్రాల్లో ఏం పాపాలు జరుగుతున్నాయో ఒక్కసారి సీసీ కెమెరాలు పెట్టు కుని చూడండన్నారురైతుకు నష్ట పరిహారం వచ్చే వి ధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాటం చేసి 10 0 శాతం సబ్సీడీతో విత్తనాలు ఇచ్చి తిరిగి పొలాల్లో వ్యవసాయం మొదలుపెట్టే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు.

## పరిసరాల శుభ్రతే ప్రజా ఆరోగ్య భద్రత పిట్టలంక వైద్య సిబ్బంది




కోడూరు(ప్రజాపాలన) కోడూరు మండలం పిట్టలంక గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల పై యుద్ధం అనే కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఇంటి ఇంటికి అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించిన కోడూరు పి హెచ్ సి సబ్ సెంటర్ వైద్య సిబ్బంది పిట్టల్లంక గ్రామ సచివాలయ సభ్యులు ప్రతి ఇంటికీ తిరుగుతూ అంటువ్యాధులు వైరస్ జ్వరాలు ప్రబల కుండా పరిసరాల శుభ్రత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రెటరీ వి కుమార్. ఏ ఎమ్ ఎన్ సౌజన్య. ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎన్ ప్రభు కుమారి. గ్రామ వాలంటీర్స్ యస్ రాజేష్. యస్ కళ్యాణ్ రాయ్. వి సౌమ్య. కె తేజస్విని. గుమాస్తా అనిల్. పాల్గొన్నారు.

## స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహణ



వీరులపాడుడిసెంబర్14 ప్రజాపాలన: వీరులపాడు మండలంలోవైభవంగా స్వామి వారి చందనోత్సవం కార్తీక సోమవారం అమావాస్య రోజును పురస్క రిం చుకొని మండలం పరిధిలోని జుజ్జూరు గ్రామంలో శ్రీ గిరి పై వేంచేసియున్న స్వయం భూ శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.సో మవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారికిపంచామృతఅభిషేకం,స్నపన,నిర్వహించారు ,తదనంతరం స్వామి వారికి చందనోత్సవం మరియు తులసి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ లయ ప్రధాన అర్చకులు డి వి యస్ కుమార్ స్వామి మాట్లాడుతూ కార్తీక సోమవారం తో కూడిన అమా వాస్య ఎంతో విశిష్టమైనదనిదీనిని పురస్కరించుకొని స్వామి వారి నిజ రూప దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధి కసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నా రు.జుజ్జూరు గ్రామంలో శ్రీ గిరి పై వేంచేసియున్న శ్రీ సో మేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కార్తీక ఆఖ రి సోమవారం మరియు అమావాస్య ను పురస్కరిం చుకొని తెల్లవారుజామునుండే భక్తులు అధికసంఖ్య లో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదా లు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూ జారి యనమదల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ స్వా మి వారి కి కార్తీక సోమవారం పురస్కరించుకొని విశే ష అభిషేకాలు పూజలను నిర్వహించడం జరిగిందని మంగళ వారం దేవస్థానము నందు కుంకుమ పూజ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

## ఏపిపియస్ సి గ్రూప్-1 మెయిన్ పరీక్షలకు 59.81 శాతం మంది విద్యార్థులు, హాజరయ్యారు



విజయవాడ ప్రజపాలన :ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు–1 మెయిన్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని, 59.81 శాతం మంది పరీక్షకు హాజరయ్యారని కృష్ణ జిల్లా కలెక్టరు ఏ.యండి ఇంతియాజ్ అన్నారు. నగరంలో సయ్యద్ అప్పలస్వామి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూపు–1 మెయిన్ పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టరు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను పరిశీలించి పరీక్షల నిర్వాహణాతీరును కలెక్టరు పరిశీలించారు. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ గ్రూపు–1 మెయిన్ పరీక్షకు 7 పరీక్షా కేంద్రాలలోనూ మొత్తం 1453 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 869 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారని, 584 మంది పరీక్షకు గైర్హాజరు అయ్యారని కలెక్టరు అన్నారు. విజయవాడ ప్రకాష్ పబ్లిక్ స్కూలు పరీక్షా కేంద్రంలో 86 మంది, సయ్యద్ అప్పలస్వామి డిగ్రీ కాలేజ్ పరీక్షా కేంద్రంలో 126 మంది, పియస్ సియంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పరీక్షా కేంద్రంలో 148 మంది, పోరంకి లోని సంవిదా విద్యా పీఠ్ పరీక్షా కేంద్రంలో 66 మంది, సూరంపల్లి పిపిడి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ పరీక్షా కేంద్రంలో 230 మంది పోతవరప్పాడు ఉషారామ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పరీక్షా కేంద్రంలో 127 మంది గ్రూప్–1 మెయిన్ పరీక్షకు హాజరు అయ్యారని జిల్లా కలెక్టరు ఏ.యండి. ఇంతియాజ్ అన్నారు.

## రేషన్ కార్డులు తొలగించే కుట్ర రాష్ట్రంలో జరుగు తుంది

వీరులపాడుడిసెంబర్14 ప్రజాపాలన:లక్షల రేషన్ కార్డులు తొలగించే కుట్ర రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ను తొలగించే ప్రక్రియ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొదలు పెట్టింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిరుపేద కుటుంబం యొక్క కార్డులు తొలగించాలని ఈ ప్రభుత్వం వాళ్ళు చూస్తున్నారు . సామాన్య ప్రజలకి వ్యవసాయ పొలం, ఆదా యపన్ను, కరెంటు మీటర్లు ఇలా ఎన్నెన్నో సాకులు చెప్పి నిరుపేద కుటుంబంలో రేషన్ కార్డులు తొలగిం చడం జరుగుతుంది . చేతగాని ప్రభుత్వం చేతగాని సంక్షేమ పథకాలు పెట్టి అమాయక ప్రజలను బలి చేస్తుంది . రోజువారి కూలీలు, వ్యవసాయ కూలీలు ఇ లా ఎంతో మందికి నిరు పేద ప్రజలకు రేషన్ కార్డులు తొలగించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఇటీవలి కాలంలో 9 లక్షల రేషన్ కార్డులు రద్దు చేశా రు. స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే మిగిలిన వాటిని కూడా రద్దు చేస్తారు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ సరుకుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై అమిత భారం మోపారని వివరించారు. ధరల పెంపు తో రాష్ట్రంలో పేదలపై ఏడాదికి రూ.580 కోట్ల భారం పడుతోందన్నారు. బూతుల మంత్రి కొడాలి నానికి, కోతల సీఎం జగన్‌రెడ్డికి పేదల బాధలు పట్టడం లేద ని కొంౡగుంట శ్రీనివాస్ కుమార్ విమర్శించారు. వీరులపాడు మండలంలోఏఒక్క తెల్ల రేషన్ కార్డును రద్దు చేసిన సరే జగన్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డి మాండ్ చేశారు.

## ఆర్టీసీ డిపోలో హెవీ మెటర్ వెహికల్ డ్రైవర్ల ట్రైనింగ్ రెండో బ్యాచి ప్రారంభం

### డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ హెవీ మోటార్ వెహికల్ డ్రైవర్ ట్రైనింగ్ స్కూల్ నందు మొదటి బ్యాచ్ 16 మంది శిక్షణ పూర్తి చేసుకొని ఆర్టిఓ డిపార్ట్ మెంట్ వారి టెస్ట్ పాసై హెవీ వెహికిల్ నడుపుటకు లైసెన్సులు పొందినారు. వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూన్నామని డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్ తెలిపారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అదే స్ఫూర్తితో రెండవ బ్యాచి ప్రారంభించామని, నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన ఈ డ్రైవింగ్ స్కూలు ను లైట్ లైసెన్స్ ఉండి హెవీ లైసెన్స్ పొందగోరు డ్రైవర్ సోదరులకు మా ఈ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ తీసుకొనే వారిని మంచి నైపుణ్యం కలిగిన డ్రైవర్ గా తీర్చిదిద్దుతాంమని, ప్రమాద రహిత డ్రైవర్లు గా మరియు మంచి ఇంధన పొదుపు డ్రైవర్లుగా శిక్షణ ఇవ్వబడునని డ్రైవర్ సోదరులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు డిఎం 9959225428, ఎఎం 7382860415, డిఐ 7382896038 యస్ కె అబ్దుల్ సలామ్ డిపో మేనేజర్ నరసరావుపేట తెలిపారు.

## నెల్లూరు కలుషిత నీటి ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట. ప్రజాపాలన : నెల్లూరు జిల్లా కలువాయి మండలం వేరుబోట్లపల్లి గ్రామంలో శుక్రవారం బోరు వాటరు త్రాగి వింత వ్యాధికి గురై 40 మంది బెంగాల్ కు చెందిన వలస కూలీలు ఆరోగ్యం విషమించడంతో వారిని నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. వారిలో ఒక వ్యక్తి మృతి చెందడం జరుగగా, 8 మంది పరిస్థితి విషమంగా మారింది. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు బాధితులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో కూలి పనుల కోసం బెంగాల్ నుండి వలస వచ్చిన కూలీలు, తిరిగి వెళ్తూ మార్గ మద్యమంలో కలువాయి మండలం వేరుబోట్లపల్లి వద్ద కలుషిత నీరు త్రాగి అనారోగ్యం పాలుకావడం, వారిలో ఒకరు మృతి చెందడం, 8 మంది పరిస్థితి విషమంగా ఉండటం, 4 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి బాధితులకు అందాల్సిన సత్వర వైద్య సహాయం అందక పోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్రంలో నీరు తాగితే అస్వస్థతకు గురి కావడం, ఏలూరులో వింత వ్యాధి ప్రబలడం వంటి సంఘటనలు ప్రభుత్వ అసమర్ధతను వేలెత్తి చూపిస్తున్నాయని తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా, బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించి ఘటనకు కారణమైన బోరును సీజ్ చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కాలుష్య కోరల నుండి జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రజానీకాని కాపాడండి సియం

### కెమికల్ హాబ్ గా పేట ప్రాంతాని అభివృద్ధి చేస్తామంటున్న అధికార పార్టీ

షేర్ మహ్మద్ పేట –(ప్రజాపాలన):జగ్గయ్యపేట ప్రాంతంలో నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఇండస్ట్రీలు రావలసిన ఆవశ్యకత గుర్తించామని,అందుకే ఈ ప్రాంతాని కెమికల్ హాబ్ గా మారుస్తామని స్వయంగా ఒక్క సమావేశంలో ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభాను తెలియజేసారు.ఇప్పటికే జగ్గయ్యపేట ప్రాంతంలో సిమెంట్ కర్మాగారాలు,కెమికల్ కర్మాగారాలు,స్పినింగ్ మిల్లులు,లైట్ వేట్ బ్రిక్స్,ఐరన్ ఒర్ లాంటి పలు భారీ,మద్య తరహా కర్మాగారాలున్నాయి.వీటి వల్ల జగ్గయ్యపేట ప్రాంతం గాలి,నీరు కాలుష్యం అయ్యాయని,కాలుష్యం వల్ల జగ్గయ్యపేట ప్రాంతంలో కిడ్నీ రోగ బాదితులు,శ్వాస కోస సమస్యలు,నరాల సమస్యలు,క్యాన్సర్,చర్మ వ్యాదులు లాంటి వ్యాదులు ఎక్కువ శాతం ప్రజలు ఇప్పటికే ఆనారోగ్యాల పీడితులుగా ఉన్నారని పలువురి వాదనలు ఉన్నాయి.ఇప్పటికే పలు కర్మాగారలలో కాలుష్యం నివారించడానికి ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తనిఖీలు చేయటానికి ఆన్ లైన్ మానటరింగ్ సిస్టాని పెట్టడం జరిగిందని అధికారుల వాదనలు లేకపోలేదు.ఇన్ని ఉన్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖ వారు నిద్రావస్థలో ఉండటంతో ఈ ప్రాంతంలో పలు కర్మాగారాలలో మనుషులు అనారోగ్య పాలై మరణాలు సంభవిస్తున్నాయి.జంతువులు సైతం కలుషిత నీరు త్రాగి మృత్యు వాతలు పడుతున్న సంఘటనలు లేకపోలేదు.ఇదే కాకుండా కెమికల్ కర్మాగారంలో సరైన ప్రభుత్వ సూచనలు పాటించక పోవడంతో పలు ప్రమాద ఘటనలు సైతం జరిగాయని ప్రజలు తెలియజేస్తున్నారు.అధికారులు సరైన కాలుష్య నివారణ పట్ల పరిశీలన లేకపోవడమ్మే,కర్మాగారాల పట్ల అతుత్సాహం మూలానా ఎమ్మె గాని ఇప్పటికే జగ్గయ్యపేట ప్రాంతంలో గాలి,నీరు సైతం కలుషితమైయ్యాని సాక్షాతు అధికారుల రికార్డులలో సైతం నమ్మెదులు అయ్యాయని సామాజిక వాదులు సైతం గళమెత్తి వినిపిస్తున్నారు.ఇన్ని కర్మాగారాలున్న వెలసిన జగ్గయ్యపేట ప్రాంతంలో స్థానికుల నిరుద్యోగ సమస్యలు సమస్యలుగానే మిగిలి ఉద్యోగాలందరికి అందటం లేదు.రాంకో ప్రజాభిప్రాయ సేకరణలో వారి గ్రూప్ సంస్థల నుండి ఇప్పటికే 15,700 మందికి ఉద్యోగ అవకాశాలను పొందుతున్నట్లు చూపించారు.అంటే మన ప్రాంతంలో గల రాంకో,కెసిపి,అల్ట్రాటెక్,హెమాద్రి లాంటి కర్మాగారాల నుండి సుమారు 25000 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉండొచ్చని భావించవచ్చని,ఇదే కాకుండా పలు కర్మాగారాల నుండి కూడా మ్మెత్తంగా సుమారుగా 10 వేలమంది ఉద్యోగ అవకాశల కల్పన లేకపోలేదు.అంటే మ్మెత్తంగా జగ్గయ్యపేట ప్రాంతం నుండి సుమారు 35 వేల మందికి పైబడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగి ఉండవచ్చని అంచనా వేసుకోవచ్చని వలువురు భావిస్తున్నారు.కాని ఆ ఉద్యోగాలలో స్థానికులు అతి తక్కువ మందికి మాత్రమే పని చేస్తున్నారని,ప్రధాన స్థానాలలో స్థానికులకు ఉద్యోగాలు లేవని,రోజు వారి కూలిపనులకు మాత్రమే అవకాశం దక్కుతుందని పలువురి సామాజిక కార్యకర్తలు బలంగా వాదనలు వినిపిస్తున్నారు.జగ్గయ్యపేట నియ్మెజక వర్గ ప్రాంతంలో సుమారు లక్షా ఎనబై వేల మంది ఒటర్లున్నారు.వీరిలో సుమారు లక్ష మంది యువత ఉన్నారనుకుంటే ఇప్పటికే ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు 35 వేల మందికి స్థానిక కర్మాగారాలలో ఉద్యోగ కల్పన కల్పించారనుకుంటే ఆ ఉద్యోగ కల్పన స్థానికులకు కల్పించి ఉంటే కొంతమేర స్థానికులు సంతోషం వ్యక్తం చేసే వారే,కాని ఏ కర్మాగారంలో చూసిన 75 శాతం ఇతర రాష్ట్రాల వారే పని చేస్తున్నారని,అందుకే దుమ్ము కాలుష్యం మాకు ఉద్యోగాలు మాత్రం వేరొకరికా అనే వాదనలు స్థానిక నిరుద్యోగ యువత వినిపిస్తున్నారు.ఏది ఏమైన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మ్మెహన్ రెడ్డి తెలియజేసినట్లుగా జగ్గయ్యపేట ప్రాంతంలో 70 శాతం మంది స్థానికులకు ఉద్యోగాలు అనే దానిని అధికారులు ప్రతి కర్మాగారంలో అమలు చేయాలని,ఇప్పటికే ఉన్న ప్రతి కర్మాగారాలను అధికారులు పరిశీలించి జగ్గయ్యపేట స్థానిక కర్మాగారాలలో రెగ్యులర్ ఉద్యోగాలలో స్థానికులెంతమందో బహిరంగ పరచాలని స్థానిక నిరుద్యోగ యువత అంటున్నారు.పోతే కెమికల్ హాబ్ గా ప్రకటన మంచిదే కాని ఇప్పటి వరకు కర్మాగారాల నుండి వస్తున్న కాలుష్యం నివారణ కోసం ప్రజలు,సామాజిక కార్యకర్తలు,పలు రాజకీయ పార్టీ,పలు సామాజిక మాద్యమాలలో వస్తున్న ఆందోళన చేసిన వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను బహిర్గతం చేయాలని పలువురు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.కర్మాగారాలు 33 శాతం ఈ ప్రాంతంలో ఖర్చు చేసి ఉంటే జగ్గయ్యపేట ప్రాంతం ఎప్పుడో అభివృద్ధి చెందేదని,ఏది ఏమైన స్థానికులకు ఉద్యోగ అవకాశాల కల్పన బహిర్గతం చేసి,ఇప్పటి వరకు చేపటిన గాలి,నీరు పర్యావరణ కాలుష్యం నివారణ చర్యలను,గనుల తవ్వకాలలో పాటించిన ప్రభుత్వ నిభందనలను,హెల్త్ క్యాంపును నిర్వహించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరీక్షలు చేసి బులెటిన్ ని ప్రభుత్వం పూర్తిగా బహిర్గతం చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు.ఇప్పటికే కాలుష్య కోరలలో కొట్టు మిట్టాడుతున్న జగ్గయ్యపేట ప్రాంతాని కాలుష్యకోరల నుండి ప్రజలను కాపాడాలని, పచ్చదానం,పర్యావరణం కాపాడాలని,స్థానికులకే ఉద్యోగ అవకాశలను కల్పించాలని,ప్రైవేట్ కర్మాగారాలలో రిజర్వేషన్ ని కల్పించాలని ప్రభుత్వాని పలువురు మేధావులు కోరుతున్నారు. లేనియెడల కాలుష్యం,స్థానిక ఉద్యోగాల పట్ల ప్రజలు,మేధావులు,పలు రాజకీయ పార్టీల వారు ఆందోళనలు చెందే అవకాశాలు ఉన్నాయని,జగ్గయ్యపేట ప్రాంతం మరో ఏలూరు,మరో విశాఖ,మరో హైదరాబాద్ లాంటి కాలుష్య ఘటనలు జరగకుండా చూడాలని సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు తెలియజేసారు.




# రైతులకు అన్యాయం జరిగితే సహించను

### దళిత పారిశ్రామికవేత లక్ష్మీ నరసింహన్

విజయవాడ ప్రజ పాలన : రైతులకు చెల్లించల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలిరైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని అటువంటిది రైతులకు చెల్లించాల్సిన లీజ్ చెల్లించకుండా సబ్ లీజ్ కు ఇచ్చిన వారిపైకి ఉసిగొల్పడం చాలా నీచమైన సంస్కృతి అని బెంగళూరుకి చెందిన దళిత మహిళా పారిశ్రామికవేత్త లక్ష్మి నరసింహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అన్యాయం జరిగితే మాత్రం తాను సహించబోమని హెచ్చరించారు. రైతులు కూడా తాము ఎవరికీ లీజ్ కు ఇచ్చారో వారిని వదిలేసి సబ్ లీజుకు ఇచ్చిన వారిపై ఫిర్యాదు చేయటం తగదని ఆమె చెప్పారు. గుడివాడ నియోజకవర్గం లోని నందివాడలో 147 ఎకరాలు సబ్ లీజుకు తీసుకున్న లక్ష్మీనరసింహన్ పై ఇటీవల కొంతమంది రైతులు అధికారులను కలిసి ఫిర్యాదు చేసి సంగతి తెలిసిందే . తమకు లీజ్ చెల్లించని వారి నుంచి తమ భూములను తిరిగి ఇప్పించాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ సంఘటనపై బెంగళూరుకు చెందిన మహిళ దళిత పారిశ్రామికవేత్తకి లక్ష్మి నరసింహన్ స్పందించారు. ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆమె మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. నూకల రామకృష్ణ అనే వ్యక్తి ద్వారా తాను 147 ఎకరాలను మూడు సంవత్సరాలకు లీజుకు తీసుకున్న ఒక సంవత్సరానికి సంబంధించిన లీజు మొత్తాన్ని అతనికి చెల్లించటం జరిగిందన్నారు. తన చెరువుల లోని రొయ్యలను దౌర్జన్యంగా ఒకసారి దొంగతనంగా మరోసారి ఆపహరించడమే కాకుండా ఇటీవల తనను హతమార్చేందుకు కూడా ప్రయత్నించారని ఆమె ఆరోపించారు. వీటన్నిటికీ సంబంధించి పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో తనకు సరైన వైద్యం కూడా లభించకపోవడంతో బెంగుళూరు కి వెళ్లి అక్కడి ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్నానని ఆమె తెలిపారు ఇటువంటి పరిస్థితులలో నూకల రామకృష్ణ తనను ఇబ్బందులకు గురి చేసేందుకు రైతులను ఉసిగొలిపి ఫిర్యాదు చేయించటం చాలా దారుణం అన్నారు. తక్కువ మొత్తానికి లీజుకు తీసుకున్న రామకృష్ణ తనలాంటి సబ్ లీజ్ దారులపై దౌర్జన్యాలు చేస్తూ, మరో వైపు రైతుల వద్ద తీసుకున్న స్థలాలపై బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందారని ఆమె ఆరోపించారు. ఈ విషయంలో అవసరమైతే తాను బహిరంగ చర్చకు సిద్ధమని, మీడియా కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని వాస్తవాలను వెలికి తీయాలని ఆమె మీడియాను కోరారు. ఆంధ్రప్రదేశ్ పై ఉన్న మమకారంతో తాను పెట్టుబడులు పెట్టేందుకు వస్తే పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాల్సిన అధికారులు తనను ఇబ్బందులకు గురి చేయటం చాలా బాధాకరమని,ముఖ్యమంత్రికి సైతం ఈ విషయాన్ని పలుమార్లు విజ్ఞప్తి చేశానని ఆమె తెలిపారు. తనకు రక్షణ కల్పించాలని కోరిన నాలుగు రోజుల్లోనే తనపై దాడి జరిగింది అని, ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు తనకు న్యాయం చెయ్యాలని ఆమె కోరారు. అప్పటికి న్యాయం జరగని పక్షంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ను, కేంద్ర హోమ్ మంత్రిని కలిసి తన సమస్యను వివరిస్తాను అని లక్ష్మి నరసింహన్ పేర్కొన్నారు.

# ప్రమాద సమయంలో స్వయంగా మంటలను ఆర్పుతున్నకారంపూడి ఎస్ ఐ గల్లా రవికృష్ణ





కారంపూడి, ప్రజాపాలన : స్థానిక అంకాలమ్మ గుడి సెంటర్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కారంపూడి కి చెందిన వెలుగురి ఆంజనేయులు ఇల్లు దగ్ధమైంది సమాచారాన్ని తెలుసుకున్న కారంపూడి ఎస్ ఐ రవి కృష్ణ సంఘటన స్థలానికి చేరుకున్నారు పోలీసులు ఆ ప్రాంత ప్రజలను కలుపుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు సహజంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అంటే భయం భయంగా ఎవరైనా దూరంగా ఉంటారు కానీ కారంపూడి ఎస్సై గల రవి కృష్ణ భయపడకుండా దగ్ధమైన ఇంట్లోకి వెళ్లి స్వయంగా మంటలను ఆర్పారు దీంతో ఆ ప్రాంతం లో పెను ప్రమాదం తప్పింది ఒకవైపు పల్నాడు ఉత్సవాలు జరుగుతూ ఉండగా బిజీ బిజీగా ఉన్న కారంపూడి ఎస్ ఐ విషయాన్ని తెలుసుకున్న కొద్దిసేపటికే ఆ ప్రాంతానికి వెళ్లి స్వయంగా మంటలను ఆర్పి పెను ప్రమాదాన్ని తప్పించారు దీంతో కుటుంబ యజమాని కూడా స్వల్ప ఆస్తి నష్టమే జరిగింది ఎస్సై చేసిన సహాయాన్ని కారంపూడి మండల ప్రజలు వివిధ పార్టీ నాయకులు ఆ ప్రాంతవాసులు పెను ప్రమాదం నుండి తనను కాపాడిన కారంపూడి ఎస్సై గల్లా రవికృష్ణ కు ఆ ప్రాంతవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఇదిలా ఉండగా ఈ సంఘటన సమయంలో కారంపూడి ఎస్ ఐ మంటలు ఆర్పే ప్రయత్నంలో స్వల్ప గాయం అయినట్లు సమాచారం.

# ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ధి గ్రేట్ లీడర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట శాసన సభ్యులు గోపి రెడ్డి శ్రీనివాస్ కి "ధి గ్రేట్ లీడర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" పురస్కారాము అందజేసిన పూసపాటి బాలాజి. జయ జయ సాయి ట్రస్ట్ మరియు కడప జిల్లా కు చెందిన మనం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యములో నరసరావుపేట లో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆర్య వైశ్య అన్నదాన సత్రం మరియు. పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యములో పట్టాభి రామ స్వామి కళ్యాణ్ మండపం లో నిర్వహించిన కార్తీక మాస ఆత్మీయ సమావేశం లో కరోనా సమయం లో నరసరావుపేట లో ప్రాణాలకు తెగించి విశేష సేవలు అందించిన శాసన సభ్యులు గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఈ పురస్కారాన్ని అందించారు. రాష్ట్ర స్థాయి లో కరోనా సమయం లో పేద ప్రజలకు సేవ చేసిన రాజకీయ నాయకులకు,ప్రభత్వ అధికారులకు ఈ పురస్కారాన్ని అందించడం జరిగింది అని ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి తెలిపారు. ఈ కార్య క్రమంలో గుంటూరు ఎమ్మె ల్యే మద్దాలి గిరిధర్,మిట్టపల్లి కాలేజ్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు. అనంత రం జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన బాలాజి సేవలను శాసన సభ్యులు కొనియాడారు.

# మత్తులో యువత భవిష్యత్తు చిత్తు....

- రెచ్చి పోతున్న మత్తు టాబ్లెట్ల మాఫియా
- మందుల షాపులే కేంద్రంగా...బ్లాక్ మార్కెట్ లో క్రయవిక్రయాలు కడుపు కోతకు గురై ఆవేదన చెందుతున్న తల్లిదండ్రులు

విజయవాడ ప్రజా పాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్ర బిందువు అయిన విజయవాడ లో నాసిరకం మందులు (థర్డ్ పార్టీ)లతో పాటు ఇప్పుడు మత్తు టాబ్లెట్లు క్రయవిక్రయాలలో కూడా ముందంజ లో ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.విజయవాడ వన్ టౌన్ కేంద్రంగా రోజుకు లక్షల్లో మత్తు టాబ్లెట్లు రాష్ట్ర నలుమూలల కు సరఫరా అవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.ఒక క్వాలిఫైడ్ డాక్టర్ రికమండ్ చేస్తేనే ఇవ్వవలసిన మందులను మెడికల్ షాప్ యజమానులు ఎలా ఇవ్వగలుగుతారు అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న ఎటువంటి కనీస అనుభవం లేని వ్యక్తులు...వైద్యరంగంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫార్మసిస్ట్ లు లేకుండా మందులను ఎలా విక్రయిస్తున్నారు..?ఇంత బహిరంగంగా థర్డ్ పార్టీ,మత్తు మందులు అమ్ముతుంటే డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని విద్యావంతులు,మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఒక ప్రక్క కరోనా మరో ప్రక్క అంతుచిక్కని వ్యాధులతో రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజల్లో ఉన్న ప్రాణ భయాన్ని అదునుగా చేసుకొని నాసిరకం మందులు సరఫరా చేస్తున్న మాఫియా కోట్ల రూపాయల ఖరీదు చేసే మందులను విజయవాడ మార్కెట్ లోకి దిగుమతులు చేసుకుంటున్నట్టు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. మంచి భవిష్యత్తు తో రేపటి తరానికి ఆదర్శంగా నిలవాల్సిన ఇప్పుడు ఉన్న యువత ఈ మత్త టాబ్లెట్ల రొచ్చులో పడి అనారోగ్యాన్ని కొని తెచ్చుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు. మత్తు టాబ్లెట్ ఒక్క షీట్ ఈరోజు మార్కెట్లో 1000 రూపాయలు పలకడం ఆశ్చర్యం కలిగిస్తుంది.ఒక వ్యక్తి ఐదు నుంచి పది టాబ్లెట్లు వరకు సేవించి మత్తులో మైకంలో ఊగుతూ లేనిపోని ప్రమాదాలు కొనితెచ్చుకుంటు అనారోగ్యం పాలై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.నాసిరకం మందులు మాఫియాపై,మత్తు టాబ్లెట్లు బ్లాక్ లో విక్రయించే గ్యాంగ్ పై తక్షణమే నిఘా పెట్టి మాఫియా ఆగడాలకు చెక్ పెట్టి యువత భవిష్యత్తును కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సెమి క్రిస్మస్ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీరాష్ట్రనాయకులుమొండితోకఅరుణకుమార్



నందిగామడిసెంబర్14ప్రజాపాలన:నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నందిగామ నియోజకవర్గ దైవ సేవకులు నిర్వహించనున్న గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుక పోస్టర్ ను వై ఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు నేషనల్ క్రిస్టియ న్ కౌన్సిల్ కృష్ణాజిల్లా కోశాధికారి పాల్ శంకర రెడ్డి, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు హనోకు ఆధ్వర్యంలో వై ఎస్సార్సీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అ రుణ్ కుమార్ ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా అ యన మాట్లాడుతూ ఈనెల 22న జరగనున్న సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జనాభా జరుపుకునే పండుగ రోజున నియోజకవర్గంలోని దైవ సేవకులు అందరూ సం తోషంగా గడపాలని, వారి కుటుంబాలు సుఖ సంతో షాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కా ర్యక్రమంలో నందిగామ పట్టణ వైఎస్సార్ సీపీ నాయ కులు మండవ పిచ్చయ్య, వైఎస్ఆర్సీపీ బీసీ నాయ కులు లిఅంగడాల పూర్ణచంద్రావు, రంగారావు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల పై యుద్ధం



మండల పరిధిలోని సెల పాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వై శివరామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యర్థాల పై యుద్ధం అనే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ వారు ప్రతి ఇంటికి రెండు డస్ట్ బిన్ లు పంచారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఇళ్లలో వచ్చే వ్యర్థాలు వీధులలో పారవేయకుండా ఈ జస్ట్ బిన్నులో వేస్తే మరుసటి రోజు పంచాయతీ వారు వచ్చి ఆ వ్యర్థన్ని సేకరించి ఊరుకు దూరంగా పడవేసి మన గ్రామ పంచాయతీ ని ఆరోగ్యంగా ఉంచాలనే ఉద్దేశంలో భాగమే అని ఆయన అన్నారు దీనికి అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 15, డిసెంబర్ 2020

# బాధ్యతాయుత స్వీడన్ ప్రజాస్వామ్యం

స్వీడన్ అవినీతి రహిత, నైతిక విలువల, బాధ్యతాయుత ప్రజాస్వామ్యం. పారదర్శక సమాజం. స్వీడిష్ ప్రజలు జాతీయతకు చాలా ప్రాధాన్యతను ఇస్తారు. అంతర్జాతీయతనూ సమానంగా గౌరవిస్తారు. 42 ఏళ్ల ఫ్రెడ్రిక్ ఎరిక్ ఫెడర్లీ స్వీడన్ రాజకీయవాది. ఐరోపా ఉదారవాద ప్రజాస్వామ్యవాదుల కూటమిలో భాగస్వామి అయిన సెంటర్ పార్టీ సభ్యుడు. సెంటర్ పార్టీ ప్రస్తుత స్వీడన్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి. ఫెడర్లీ ఒరెబ్రొ యూనివర్శిటీలో రాజకీయ, న్యాయ శాస్త్రాలు చదివారు. నార్రెట్టెన్ టిడ్నింగ్ వార్తా పత్రికలో రాజకీయ సంపాదకుని గా పని చేశారు. 1997, '98లలో స్వీడన్ సైన్యంలో బాధ్యతలు నిర్వహించారు. 1998లో సోదర్మన్లాండ్ రాష్ట్రం, వాస్ట్మన్లాండ్ జిల్లా కుంగ్సోర్ మునిసిపాలిటీ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయారు. సెంటర్ పార్టీలో అనేక పదవులు నిర్వహించారు. 2002 నుండి 2007 వరకు యూత్ లీగ్ అధ్యక్షులు. 2006 నుండి 2014 వరకు స్వీడన్ పార్లమెంటు సభ్యుడు. స్వీడన్ నుండి ఐరోపా పార్లమెంటు సభ్యునిగా 01.07.2014న తొలిసారి, 2019లో రెండోసారి ఎన్నికై కొనసాగుతున్నారు. 2019 జులై నుండి ఐరోపా పార్లమెంటులో రెన్యు యూరోప్ (గ్రూప్ ఉ పాధ్యక్షులుగా ఉన్నారు. స్వీడన్‌లో పర్యావరణం, ప్రజారోగ్యం, ఆహార భద్రతల కమిటీ, మత్స్య కమిటీ, రవాణాలో పశు సంరక్షణ కమిటీ, స్విట్జర్లండ్– నార్వేల సత్సంబంధాల సహకార ప్రతినిధివర్గం, యూరోపియన్– యూనియన్ ఇస్లాండ్ల సంయుక్త పార్లమెంటరీ కమిటీ, ఐరోపా ఆర్థిక అంతాల సంయుక్త పార్లమెంటరీ కమిటీల సభ్యుడు. పరిశ్రమల, పరిశోధనలు, ఇంధనాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కమిటీలలో, చైనా సంబంధాల ప్రతినిధి వర్గంలో ప్రత్యామ్నాయ సభ్యుడు. ఇటీవల హంగేరీలో మధ్యయుగ వ్యక్తుల హక్కుల ఉల్లంఘనపై చట్టాన్ని ప్రతిపాదించారు. చిన్న, మధ్య తరహా వాణిజ్యాలకు మద్దతుగా తాత్కాలిక సహాయ పథకం, వాతావరణ మార్పుకు అనుకూలంగా పథకాలను రూపొందించడంలో యూరోపియన్ –యూనియన్ వ్యూహాలను తయారు చేశారు. స్వీడన్ వ్యభిచార చట్టాల ప్రకారం లైంగిక సుఖాలు అందించడానికి శరీర వినియోగాన్ని అమ్మడం నేరం కాదు. ఆ సుఖాలను కొనడం నేరం. ఈ నేరానికి 6 నెలల శిక్ష పడుతుంది. 01.07.2011 నుండి ఈ శిక్షను ఏడాదికి పెంచాలని స్వీడన్ ప్రభుత్వం ప్రతిపాదించింది. చర్చలో ఈ నిర్ణయానికి అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. వ్యతిరేకంగా ఓటు వేసిన ఏకైక సభ్యుడు ఫెడర్లీ. తన పార్టీ ఒత్తిడికి వ్యతిరేకంగా ఓటు వేశానని చెప్పారు. డబ్బు చెల్లించి లైంగిక సుఖాలను కొన్న మహిళను ఆమె ఆమోదం లేకుండా తాకడం, ఆమెతో శృంగారంలో పాల్గొనడం స్వీడన్ చట్టాల ప్రకారం నేరం. అమెరికా రహస్య సైనిక కుట్రలను బయటపెట్టిన వికిలీక్స్ వీరుడు జూలియన్ అసాంజే (యూలియన్ అసానే) మీద మోపిన నేరం ఇదే. ఈ అసంబద్ధ నేరాలలో శిక్షను పెంచడం అసమంజసమని ఫెడర్లీ అభిప్రాయం. 2007లో మిత్రుడు పెసిన్స్కితో కలిసి స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్‌లో ఒక సలాడ్ బార్ ప్రారంభించారు ఫెడర్లీ. అయితే త్వరలోనే దివాలా తీశారు. బార్ భవన యజమాని అంగీకరించిన సౌకర్యాలను ఏర్పాటు లేదని అద్దె చెల్లించడం మానేశారు. కాని ఫెడర్లీ అధికార దర్పం చూపలేదు. తర్వాత భాగస్వాములు ఇద్దరూ ఆ యజమానికి 3 లక్షల క్రోనార్లు (స్వీడన్ కరెన్సీ క్రోనార్ ? దాదాపు రూ. 24 లక్షలు) చెల్లిస్తామని స్టాక్ హోమ్ జిల్లా కోర్టులో ఒప్పందం చేసుకున్నారు. నష్టపోయినా న్యాయానికి కట్టుబడ్డారు. 2014లో ఫెడర్లీ దూరపు బంధువుకు బాలికల అత్యాచారం కేసులో సుదీర్ఘ జైలు శిక్ష విధించారు. ఈ విషయం కొన్ని రోజుల క్రితమే ఒక ఆకాశరామన్న ఉత్తరం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఫెడర్లీకి 2020 జూన్‌లో ఈ విషయం తెలిసిందని ఆ ఉత్తరం తెలిపింది. స్వీడిష్ టెలివిజన్, రేడియోలు స్వయం ప్రతిపత్తి సంస్థలు. ఈ సంస్థల నిర్వహణకు ప్రతి పౌరుని ఆదాయం నుండి నెలకు 100 క్రోనార్లు (దాదాపు రూ. 800లు) తప్పనిసరి పన్నుగా వసూలు చేస్తారు. ఆ డబ్బును ఈ సంస్థలకు నేరుగా చెల్లిస్తారు. ఇవి, ప్రభుత్వంతో సంబంధం, వాణిజ్య ప్రకటనలు లేకుండా, ప్రజలకు బాధ్యత వహించి పని చేస్తాయి. ఫెడర్లీ వివరాలను సేకరించి బహిర్గతం చేయడంలో టెలివిజన్, రేడియోలు క్రియాశీలకంగా పని చేశాయి. ఫెడర్లీ బయట తిరగలేనని, పత్రికలను ఎదుర్కొనలేనని ప్రకటించి అజ్ఞాతంలోకి వెళ్లారు. అనారోగ్య సెలవుపై ఉన్నానని పార్టీకి తెలిపారు. బంధువు శిక్ష విషయాన్ని ఫెడర్లీ దాచాడని, తమ ప్రతినిధిగా, తమ పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించాడని, తన విశ్వాసాన్ని కోల్పోయాడని స్వీడన్ ప్రజలు గొడవ చేశారు. ఈ విషయం పార్టీకి తెలియదని పార్టీ నాయకురాలు అన్నీ లోఫ్ తెలిపారు. ఫెడర్లీపై తగు చర్య తీసుకోడానికి పార్టీ సమాయత్తమవుతోంది. చర్య ప్రకటిస్తామని చెప్పింది. ఫెడర్లీ కోసం వెదుకుతోంది. స్వీడిష్ మితవాద ప్రతిపక్షానికి అనవసర గోలకు అవకాశమే లేదు. ఫెడర్లీ బంధువు అత్యాచారం– శిక్ష విషయాన్ని మీడియా నిష్పక్షపాతంగా ప్రచారం చేసింది. ప్రజలు క్రియాశీలకంగా వ్యవహరించారు. రాజకీయ పార్టీలు సకారాత్మకంగా స్పందించాయి. బంధువు శిక్ష విషయం ముందు తెలిసి ఉంటే ఫెడర్లీని పార్టీ తరఫున అధికారాలకు, పదవులకు పార్టీ ప్రతిపాదించేది కాదు. అభాండ అభియోగి వెంటనే సిగ్గుపడ్డారు. నిరూపణల మాటెత్తకుండా, దోషిలా, పదవుల నుండి తప్పుకోడానికి సిద్ధపడ్డారు. ఎవరి బాధ్యతలు వారు స్వతహాగా, చక్కగా, నిర్వర్తించారు. ఇదీ స్వీడన్ రాజకీయ పార్టీల, నాయకుల నైతికత. మీడియా, ప్రజల అవగాహన, చైతన్యం. ప్రజాస్వామ్య విలువలను పాటించే తీరు. బాధ్యతాయుత స్వీడిష్ ప్రజాస్వామ్యం.

# రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలి!

## రైతుల రాజీలేని మహోద్యమంలో భాగస్వాములవుదాం రండి!



ఈ దేశంలోని రైతుల కష్టాలు, కడగండ్లు అన్నీ ఇన్నీ కావు. వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. అప్పులు చేసి పంట పెడితే, పంట చేతికివసుందన్న గ్యారెంటీలేదు. ఒకవైపు నాసిరకం విత్తనాలు, పనిచేయని పురుగుమందులు... నకాలంలో వర్షాలులేక కరువు... మరోవైపు అకాల వర్షాలు, తుఫాను వరదలు...రకరకాల అడవి జంతువులతో పంట నాశనం... ఇక అన్ని ఇబ్బందులను తట్టుకొని పంటను పండిస్తే గిట్టుబాటు ధర రావడంలేదు. కనీస మద్దతు ధర అయినా గ్యారెంటీ చేయమని ఎంతో కాలంగా ప్రభుత్వాలను అడుగుతున్నారు. కానీ రైతుల ఈ ప్రధాన సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తెచ్చింది. ప్రజలందరికీ వ్యతిరేకమైన విద్యుత్ సవరణ బిల్లును తయారు చేసింది. వీటికి వ్యతిరేకంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి రైతులు లక్షల సంఖ్యలో వచ్చి ఢిల్లీ సరిహద్దులో రాజీలేని ఉద్యమం చేస్తున్నారు. ఎముకలు కోరికే చలినికూడా లెక్క చేయకుండా గొప్ప నైతిక బలంతో, పట్టుదలతో పోరాడుతున్నారు. ఈ ఉద్యమానికి మనమందరం సంఘీభావం తెలపాలి.

## ఈ చట్టాల వల్ల రైతులకు వచ్చే నష్టమేమిటి?

ఈ చట్టాల వల్ల ప్రభుత్వ మార్కెట్ యార్డులు, మండీలు లేకుండా పోతాయి. ఈ మండీలలోని దళారీలు, స్థానిక వ్యాపారుల వల్ల రైతులు మోసపోతున్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధరకు కొంచం తక్కువ ధర అయినా రైతులకు దొరుకుతూవుంది. రాబోవు కాలంలో అది కూడా లేకుండా పోతుంది.

ప్రభుత్వ మార్కెట్ యార్డుల స్థానంలో ప్రైవేటు కంపెనీల మండీలు వస్తాయి. ఈ కంపెనీలు పంట నాణ్యత లేదనే సాకుతో ధరలను తగ్గిస్తాయి. అవి ఎంత ధరకు కొంటే అంతకు రైతులు తెగనమ్మాలి.

ఇకనుండి ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ప్రకటించవు. రైతు పండించే ఏ ధాన్యాన్ని ప్రభుత్వాలు కొనుగోలు చేయవు. పంటల నష్ట పరిహారాన్ని చెల్లించవు. ప్రైవేటు కంపెనీల ఇష్టా రాజ్యానికి రైతులను బలి చేస్తాయి.

రైతులు ఎక్కడైనా అమ్ముకోవచ్చుననీ, దళారీలు ఉండరని చెప్పడం మోసం. 90 శాతం మంది చిన్న, సన్నకారు రైతులు రవాణా ఖర్చులు భరించి బయట అమ్ముకోలేరు. అలాగే రేటు వచ్చేవరకు దాచుకోలేరు. బడా కంపెనీల ఏజెంట్లు వస్తారు.

ఈ చట్టలలో ఎక్కడ కనీస మద్దతు ధర గురించి ఏమీ లేదు. వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటి పంటపై పెట్టిన మొత్తం ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని సిఫార్సు చేసింది. దీన్ని గురించి ప్రభుత్వం నోరు మెదపడం లేదు.

ఇప్పటినుండి పెద్ద ఎత్తున కార్పొరేట్ వ్యవసాయం వస్తుంది. అంబానీ, ఆదానీ, పెప్సీకో, ఐటీసీ వంటి బడా కంపెనీల ఏజెంట్లు వచ్చి రైతులతో ఒప్పందం చేసుకుంటారు. వారు దేశ, విదేశాల మార్కెట్లలో డిమాండ్ ఉండే వాణిజ్య, వ్యాపార పంటలను పండించమని రైతులను బలవంతం చేస్తారు. దీని వలన దేశ ఆహార భద్రత దెబ్బ తింటుంది.

అవిత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, యంత్రాలు, సాంకేతిక పరికరాలు, సామగ్రి, సలహాలు, అన్నీ కంపెనీలే సరఫరా చేసి రైతులను తమ గుప్పిట్లో పెట్టుకుంటారు. కంపెనీల అధీనం కింద, ఆదేశం మేరకు రైతులు పనిచేయాలి. అంటే రైతు తన పొలంలోనే కంపెనీ కూలీగా మారిపోతాడు.

పంటలను ఎలా పండించాలో, ఎప్పుడు సప్లై చేయాలో, ఏ క్వాలిటీ ఉండాలో, ఏ గ్రేడ్ కావాలో అన్నీ కార్పొరేట్ కంపెనీలే నిర్ణయిస్తాయి. పంట ధరలను క్వాలిటీని, గ్రేడ్ బట్టి నిర్ణయిస్తారు. రెండు, మూడు ఎకరాలలో పండించే చిన్నా, చితకా రైతుల పంటను కొనే నాథుడే ఉండదు.

ఇకనుండి ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీపై అందించే నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, తెగుళ్లు, పంటల మార్పుల సలహాలు వంటి అరకొరా వ్యవసాయ సేవలు ఉండవు. వీటికి మంగళం పాడడం జరుగుతుంది.

నిత్యావసర సరకుల చట్టంలో మార్పు వలన కంపెనీలు నిలువ చేసుకునే వ్యవసాయ ఉత్పత్తుల స్టాక్ కు లిమిట్ ఉండదు. దానితో కంపెనీలు రైతులనుండి తక్కువ ధరలకు కొని, పెద్ద ఎత్తున నిలువ చేసుకొని, ఆ తరువాత ధరలను పెంచుతాయి. వినియోదారులపై ధరల భారం మరింత పెరుగుతుంది.

విద్యుత్ సవరణ బిల్లు వలన వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తారు. రైతులకిస్తున్న ఉచిత విద్యుత్ కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ భవిష్యత్తులో తీసివేసే ప్రమాదం ఉంది.

## ఈ చట్టాలను ప్రభుత్వం ఎవరి కోసం తెచ్చింది?

బడా కార్పొరేట్ సంస్థలు దేశ వ్యవసాయ రంగాన్ని కబళించడానికి ఈ చట్టాలు పనికొస్తాయి. ఈ ప్రభుత్వానికి అంబానీలు, ఆదానీలు యజమానులు. నరేంద్ర మోడీ– అమిత్ షాలిద్దరూ పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు పోలిటికల్ మేనేజర్లుగా పనిచేస్తున్నారు. అందుకే రైతులు ఇంత తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ఈ చట్టాలను ఉపసంహరించే ప్రసక్తి లేదని తెగేసి చెడుతున్నారు. అబద్దాలతో, కట్టుకథలతో రైతుల రాజీలేని మహెూద్యమంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ఒక్క వ్యవసాయ రంగమేకాదు, ఆర్థిక, పారిశ్రామిక, ఫైయన్షియల్, సేవా రంగాలలోనూ, విద్య–వైద్య రంగాలలోనూ కార్పొరేట్ అనుకూల విధానాలే అమలవుతున్నాయి. అందుకే ఈ ప్రభుత్వం పాలనలో ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. సామాన్యులు మరింత పేదలుగా మారుతున్నారు. అన్ని వస్తువుల ధరలు హద్దులు లేకుండా పెరిగిపోతున్నాయి. నిరుద్యోగం తాండవిస్తోంది. నేపథ్యంలో ఈ మూడు చట్టాలను రైతులకు స్వేచ్ఛనివ్వడానికి, వారికి సాధికారత కల్పించడానికి తెచ్చామని ప్రభుత్వం చెప్పడం అబద్ధం కాదా!

రైతుల సమస్యలకు నిజమైన పరిష్కారమేమిటి?

రైతుల బాగోగుల యెడల ప్రభుత్వాలకు పట్టింపు ఉన్నట్లైతే, అన్ని వ్యవసాయ ఉత్పత్తులను రైతులవద్ద నుండి ప్రభుత్వాలే మద్దతు ధరకు నేరుగా కొనుగోలు చేసి, వాటిని ప్రాసస్ చేసి, చౌక దుకాణాల ద్వారా తక్కువ ధరలకు అందించే అల్ అవుట్ స్టేట్ ట్రేడింగ్ ప్రవేశపెట్టాలి. అప్పుడు రైతులతోపాటు వినియోగదారులుకూడా ప్రయోజనం పొందుతారు. దళారి వ్యవస్థ రద్దవుతుంది. అలాగే ఎంతోమంది యువకులకు ఉద్యోగాలు వస్తాయి. అలాంటి చట్టం కావాలని రైతులందరూ ఐక్యంగా పోరాట కమిటీలను ఏర్పాటుచేసుకొని ఉద్యమించాలి.

# పతనం దిశగా ప్రజాస్వామ్యం

మనది సర్వస్వతంత్ర దేశం. లౌకిక, సార్వభౌమ, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని మనకు మనమే సమర్పించుకున్నాం. సామ్యవాదమనే విశేషణం ఆరంభంలో లేదు. ప్రపంచంలో సంభవించిన విప్లవాలు, ముఖ్యంగా రష్యా, చైనా, క్యూబా వంటి దేశాల్లో జరిగిన రాజకీయ పరిణామాలు, అక్కడి ప్రజలకు సామ్యవాద పాలన వలన దక్కిన సమగ్ర స్వతంత్ర అభివృద్ధి, నిర్మాణాత్మకమైన వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అపూర్వమైన ఫలితాలు ప్రపంచం మొత్తాన్ని ఆకర్షించాయి. 'సోషలిజం' తోక తగిలించుకోకపోతే ఓట్లు రాలవన్న పాలక వర్గాల అంచనాల ఫలితంగా మన రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్టు' అనే పదాన్ని చేర్చుకోవడం జరిగింది. వీటన్నింటిలో 'ప్రజాస్వామ్యం' అనేది అత్యంత కీలకమైన భాగం. నిజమైన ప్రజాస్వామ్యం లేకుండా మిగతా విశేషణాలకు విలువ సున్నా. అలాంటిది దేశంలో వరుస ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు ప్రజాస్వామ్యాన్ని పలుచనజేసి పాతరవేశాయి. ఇందిరాగాంధీ 'ఎమర్జెన్సీ' ప్రకటించి ప్రజల హక్కులకు, పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు. నేటి మోడీ ప్రభుత్వం అలాంటి ప్రకటనలేవీ చేయకుండానే కాశ్మీరం నుండి కన్యాకుమారి వరకు ఉన్న కోట్లాది ప్రజల గొంతులు నొక్కి, రాష్ట్రాలను సామంతుల స్థాయికి దిగజార్చింది. దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసే ఒక మత రాజ్యాన్ని స్థాపించాలని, దాని కోసం బరితెగించి, ప్రజాస్వామ్యాన్ని, ఫెడరలిజాన్నీ, మత స్వేచ్ఛనీ హరిస్తున్నది. వ్యక్తుల పైనా, సంస్థల పైనా, పార్టీల పైనా, రాష్ట్ర ప్రభుత్వాల పైనా దేశద్రోహ ముద్ర వేస్తున్నది. మిగతా మూడున్నరేళ్ల తమ పాలన లోపే ఆ తంతు పూర్తి చేసి ఆర్ఎస్ఎస్ ఎజెండా అయిన హిందూ మత రాజ్య స్థాపన దిశలో తమ జెండాని ప్రతిష్టించాలని వేగంగా పావులు కదుపుతున్నది. ఈ ప్రమాదాన్ని దేశం లోని జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు సరైన మోతాదులో గుర్తించడంలేదనే చెప్పాలి. అధికార పీఠాన్ని అధిరోహించడమే రాజకీయ పార్టీలకు లక్ష్యం కావచ్చు. మత, సాంస్కృతిక, ప్రాంతీయ, భాషల వంటి బహుళ వైవిధ్యాల సమిష్టి సమాహారంగా ఉన్న మన దేశంలో వీటన్నింటినీ అవగతం చేసుకొని, ఆయా వర్గాల సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ సమైక్య భారతీయతత్వాన్ని నిలబెట్టు కుంటేనే దేశ సౌభాగ్యానికీ, సామాజిక పురోగమనానికీ అవకాశం ఉంటుంది. ఇది గ్రహించకుండా, కేంద్రం లోనో కొన్ని రాష్ట్రాల లోనో, అదీ సాధ్యం కాకపోతే ఒక చిన్న ప్రాంతంలోనైనా అధికారం లోకి రావాలనీ, నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనే కుత్సితంతో నడుస్తున్నాయి రాజకీయ పార్టీలు. చొక్కాలు మార్చుకున్నంత సులభంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టాలను చట్టుబండలు చేస్తున్నారు. ముఠాలుగా మారి గంపగుత్తగా కొనుగోళ్ళకు, అమ్మకాలకు సిద్ధమైపోతున్నారు. వామపక్షాలు దాదాపుగా ఈ రొచ్చు రాజకీయాలకు మినహాయింపుగా చెప్పుకోవచ్చు. వాటికున్న అవకాశాల మేరకు నికరంగా నిలబడి సమస్యల ప్రాతిపదికన పోరాడుతున్నాయి. వాటి మధ్య ఐక్య కార్యాచరణ మాత్రం ప్రజల ఆశలకుగాని, ప్రస్తుత అవసరాలకుగాని అనుగుణంగా లేదు. ప్రజాస్వామిక దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు, ప్రాథమిక హక్కుల స్థితిగతులు, ప్రజాతంత్ర పద్ధతి లో ఎన్నికల నిర్వహణ, రాజ్యాంగబద్ధ పాలన, అభిప్రాయ స్వేచ్ఛ లాంటి అంశాలలో ఏ స్థాయిలో వ్యవహరిస్తున్నదీ పరిశీలిస్తే దిమ్మతిరిగే వాస్తవాలు సాక్షాత్కరిస్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు అంతకంతకు హరించుకు పోతున్న దేశాల్లో భారత్ ఆరవ స్థానంలో వున్నదని 'వీ–డెమ్' అనే గ్లోబల్ సంస్థ ఇటీవల ప్రకటించింది. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామిక విలువలను, స్థితిగతులను వాస్తవాల ఆధారంగా అంచనా వేస్తుంది. ఈ దఫా 179 దేశాల సమాచారాన్ని, గత దశాబ్దపు డేటా ఆధారంగా విశ్లేషించింది. ప్రజాస్వామిక విలువల తిరోగమనం 2014లో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన నాటి నుండీ ప్రస్ఫుటంగా వున్నదని ఆ నివేదిక పేర్కొన్నది. పౌరహక్కులు, మేధోపరమైన స్వేచ్ఛ, వంటి అంశాల్లో ఎమర్జెన్సీ కాలంలో కన్నా ఘోరంగా ఉన్నదని స్పష్టంగా పేర్కొంది. ఎన్నికల నిర్వహణలో నాణ్యత, ఓటు హక్కు ప్రభావితం అవుతున్న తీరు, మీడియా స్థితిగతులు, పౌర సమాజాల పాత్ర, సంఘ స్వేచ్ఛ, చట్టబద్ధ పాలన, పాలనా నిర్వహణలో సమతుల్యత వంటి అనేక అంశాలపై గత దశాబ్ద అనుభవాలను పరిగణన లోకి తీసుకున్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛను, వ్యక్తిగత రాజకీయ స్వాతంత్ర్యాన్ని హరించే విధంగా ప్రభుత్వ ఒత్తిళ్ళు తీవ్రమైనట్లు తేలింది. జమ్మూకాశ్మీర్ ప్రజలను ఒక ఏడాదిపాటు దారుణంగా అణచివేయడం, రాజకీయ పార్టీల, ప్రజల అభీష్టాన్ని అణచి వుంచడం, రాజ్యాంగం లోని 370, 35ఏ అధికరణలను రద్దు చేయడం వంటి చర్యలను అంతర్జాతీయ సమాజం మొత్తం ముక్త కంఠంతో ఖండించింది. ఆ రాష్ట్రంలో వుండే 136 లక్షల మంది మనోభావాలను ఛిద్రం చేస్తూ రాష్ట్రాన్ని ముక్కలు చేస్తూ, కేంద్రం తన పెత్తనం లోకి తెచ్చుకోవడం, ముస్లిం మతస్తుల పౌరసత్వాన్ని రద్దు చేయబూనడం....ఇవన్నీ వీ–డెమ్ అధ్యయన పరిధిలోకే విధిగా వస్తాయి. మన దేశం మత స్వేచ్ఛను కాలరాసిన విషయాన్ని ప్రపంచం మొత్తం గమనించింది. అమెరికా లోని "మత స్వేచ్ఛకి సంబంధించిన అంతర్జాతీయ కమిషన్" కూడా దీనిని తీవ్రంగా ఖండించింది. మతం రీత్యా ప్రపంచం మొత్తంగా చూస్తే ముస్లింలు రెండవ పెద్ద సంఖ్య కాగా, నాల్గవ స్థానంలో హిందువులు వుంటారు. ఈ నేపథ్యంలో భారత విధానం...గల్ఫ్ దేశాలు ఇతర ముస్లిం దేశాలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఆ కారణంగా భారత్ పట్ల ఒక శత్రు భావం ఏర్పడే ప్రమాదం కుడా ఉంది. లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కోట్లాది మంది కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా కాలరాసింది. దేశానికి వెన్నెముక వంటి వ్యవసాయ రంగానికి సంబంధం చిన రైతులను నట్టేట ముంచే చట్టాలను ఏ చర్చా లేకుండా, అభ్యంతరాలు పట్టించుకోకుండా, ఏకపక్షంగా ఆమోదింప చేసుకుంది. ఇదంతా, లక్షలాది మంది రైతాంగం రాజధాని ఢిల్లీ నగరాన్ని చుట్టుముట్టి నిరవధిక సత్యాగ్రహ దీక్షలకు దారి తీసింది. ఈ పరిణామాలన్నీ...అంతకు ముందే పూర్తయిన వీ–డెమ్ అధ్యయన ఫలితాలను బలపరుస్తున్నాయి.


# గుండెనొప్పి ఎలావస్తుంది...? గుండెనొప్పి వచ్చినపుడు ఏమి చేయాలి..?

గుండెనొప్పి అనేది ఎవరికి చెప్పి రాదు అలాగే దీనికి వయసుతో కూడా సంబంధం లేదు అసలు గుండె నొప్పి వస్తే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి ఎలా వస్తుంది అనేది చాల మందికి తెలియదు ఒకసారి చూద్దాం ఆవివరాలు ఏంటో మనము చూసే సినిమాలవల్ల ప్రజలలో గుండె నొప్పి గురించి చాలా అపోహలు ఉన్నాయి సినిమాలలో ఏదైనా దుర్వార్త విన్నప్పుడు హీరోయిన్ లేదా హీరో తండ్రి లేదా తల్లి గుండె పట్టుకొని కుప్పకూలిపోతే అప్పుడు ప్రేక్షకులకు వాళ్లకు గుండె నొప్పి వచ్చినట్లు అర్ధము అవుతుంది యదార్థానికి జరిగేది ఇంకో రకముగా ఉంటుంది ప్రస్తుతము ఆధునిక జీవన విధానములో మనము తినే తిండి మన అలవాట్లు నడివయస్సువారికి కూడా గుండె నొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ అవుతున్నాయి గుండె నొప్పి వచ్చినప్పుడు ,రాబోయే ముందు జరిగే మార్పులు లేదా లక్షణాలు అందరు తెలుసుకుంటే గుండె నొప్పి వచ్చిబెనవారికి సకాలములో వైద్య సదుపాయము అందించి ప్రాణాలను కాపాడవచ్చు. గుండె నొప్పి వచ్చినప్పుడు ఏమి జరుగుతుంది?గుండె నొప్పి వచ్చినప్పుడు ఏమి జరుగుతుందో ముందు తెలుసుకోవాలి. గుండె నొప్పి వచ్చినప్పుడు నిరంతరమూ పనిచేయవలసి గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గిపోవటమో ఆగిపోవటమో జరుగుతుంది. గుండెకు రక్తాన్ని తీసుకొని వెళ్లే ధమనుల్లో కొలెస్ట్రాల్ పేరుకు పోవటము వల్ల ఇది జరుగుతుంది. గుండె కండరాలకు ఆక్సిజన్ కలిగిన రక్తము అందకపోతే ఆ కండరాలు సరిగా పనిచేయవు. సాధారణముగా కనిపించే గుండె నొప్పి లక్షణాలు కొన్నితెలుసుకుందాము. ఛాతీ నొప్పితో మొదలవుతుంది. ఈ నొప్పి కూడా చాతి మీద పెద్ద బండ పెట్టినట్లుగా ఉంటుంది. ఇలా దాదాపు 15 నిముషాలు ఉంటుంది. ఈ నొప్పి కూడా ఛాతీ మధ్య కేంద్రీకృతమై ఉంటుంది. భుజాలు,మీద,చేతులు వీపు ప్రాంతాలలో తీవ్రమైన నొప్పి మొదలవుతుంది. కొన్ని సందర్భాలలో దౌడల్లో,దంతాలతో కూడా నొప్పి ఉంటుంది. ఛాతిలో నొప్పి క్రమముగా తెరలు తెరలుగా పెరుగు తుంటుంది కడుపు పై భాగములో నొప్పి ఉంటుంది. ఊపిరి సరిగా అందదు. చెమట విపరీతముగా పడుతుంది. గుండె రక్తాన్ని పంపింగ్ చేయటములో సక్రమముగా ఉండదు కాబట్టి ఆ వ్యక్తి స్పృహ కోల్పోవచ్చు. చాలా అరుదుగా అంటే మధుమేహ రోగుల్లో గుండె నొప్పి అంత బాధాకరం కాదు కొన్ని సందర్భాల్లో అసలు ఏరకమైన నొప్పిని అనుభవించరు ఇవికాకుండా కనిపించే ఇతర లక్షణాలు ఉదర భాగములో నొప్పి, గుండెల్లో మంట, విపరీతముగా అలిసిపోవటం,వాంతి వచ్చేటట్లు ఉండటం, మెడభుజాలువీపు పైభాగములలో బిగుతుదనము మొదలైనవి. ఇక్కడ గమనించవలసినది ఏమిటి అంటే అందరిలో గుండె నొప్పి లక్షణాలు ఒకే రకముగా ఉండవు. చాలా సందర్భాల్లో గుండె నొప్పిని ఉదరంలో అజీర్తి వల్ల గ్యాస్ ఏర్పడి వచ్చే అసౌకర్యముగా భావించి అశ్రద్ధ చేస్తారు. పైన పేర్కొన్న లక్షణాలలో ఒకటి కన్నా ఎక్కువ కనిపిస్తే అత్యవసరంగా డాక్టర్ సహాయము పొందాలి. లక్షణాలను గమనించి గుండె నొప్పి అన్న అనుమానము వచ్చినప్పుడు త్వరగా ఆసుపత్రికి తరలించాలి. ఎందుకంటే గుండె నొప్పి వచ్చినవారికి ప్రతి నిముషము విలువైనది ఏమాత్రము కాలయాపన చేయరాదు. ఆసుపత్రికి తరలించే లోపు యాస్ప్రిన్ మాత్రను పొడి చేసి నీటిలో కలిపి త్రాగించాలి. ఆఫీసుల్లోగాని ఇళ్ళలో గాని అంబులెన్స్ ఆసుపత్రులు వంటి అత్యవసర ఫోన్ నంబర్లు ఉండాలి.

గుండె నొప్పి కార్డియాక్ అరెస్ట్ కు తేడావుంది. ఈ రెంటి విషయములో కన్ఫ్యూజ్ కాకూడదు. కార్డియక్ అరెస్ట్ అంటే గుండె అకస్మాత్తుగా పనిచేయటం మానేస్తుంది. ఇది ఎందుకు జరుగుతుంది అంటే హార్ట్ పంపింగ్ సిస్టం సరిగా పనిచేయక పోవటం వల్ల పంపింగ్ సిస్టం సరిగా పనిచేయకపోవటానికి కారణము ఎలక్టికల్ డిస్ట్రబెన్స్ పంపింగ్ సరిగా పనిచేయకపోవటం వల్ల శరీర భాగాలకు రక్తప్రసరణ సరిగా జరగదు. గుండె నొప్పికి కార్డియాక్ అరెస్ట్ కు తేడాలు తెలుసుకోవటానికి రెండు ఫాక్ట్ ఫైల్స్ అవసరము. ఈ ఆకస్మికముగా గుండె ఆగిపోవటం అనేది గుండెలోని గజిబిజిగా ఉండే ఎలక్ట్రికల్ స్థితి దీని ఫలితముగా మెదడు శరీరానికి రక్తప్రసరణ సక్రమముగా ఉండదు. సాధారణమౌగా వచ్చే ఈ ఆకస్మికముగా గుండె ఆగిపోవటం వెంట్రిక్యులార్ ఫైబ్రిల్లషన్ వాళ్ళ జరుగుతుంది అంటే జఠరికలో ఫైబ్రిల్స్( సన్నని పోగులు ఏర్పడటం)దీనికి కారణము గుండె యొక్క విద్యుత్ ప్రచోదనాలు గజిబిజీగాఉండి,గుండె ఆగిపోయి మల్ల వేగముగా కొట్టుకోవటం మొదలవుతుంది. దీని లక్షణము ఆ వ్యక్తి స్పృహ కోల్పోవటం రెండవది శ్వాసక్రియలో కొంత విరామము. ఫలితముగా ఆక్సిజన్ అందదు కాబట్టి ఆ వ్యక్తి స్పృహ కోల్పోతాడు. ఈ పరిస్థితిలో వ్యక్తి చనిపోయే ప్రమాదం ఉంది. నిముషానికి పదిశాతము చొప్పున జీవించే అవకాశాలు తగ్గిపోతుంటాయి. కాబత్తి నుండి 10 నిముషాలలో మెదడు దెబ్బతింటుంది. దీనికి చికిత్స డి ఫైబ్రిల్లషన్ అంటే గజిబిజిగా ఉన్న ఎలక్ట్రికల్ యాక్టివిటీని బాహ్యముగా డిఫైబ్రిల్లటర్ అనే పరికరముద్వారా షాక్ ఇప్పించటమే దీనిని మెడికల్ గా మయోకార్డియల్ ఇంఫ్రాక్షన్ అంటారు సాధారణము గా ఎక్కువమందికి వచ్చే గుండె నొప్పి ఈ విధముగానే వస్తుంది. గుండెకు రక్తాన్ని తీసుకువెళ్లే కరోనరీ ధమనుల్లో అడ్డంకులు ఏర్పడి గుండెకు రక్త ప్రసరణ తగ్గుతుంది. ఫలితముగా గుండె కండరాలు అక్సిజన్ అందక శాశ్వతంగా దెబ్బతింటాయి.

ఈ అడ్డంకులు ఏర్పడటానికి కారణము కొలెస్ట్రాల్ ఈ కొలెస్ట్రాల్ పేరుకుపోయి రక్తప్రసరణ తగ్గుతుంది. దీనినే మెడికల్ పరిభాషలో "అక్లూషన్ "అంటారు దీనివల్ల గుండె కండరాలకు రక్తప్రసరణ తగ్గి సక్రమముగా అక్సిజన్ అందదు. ఈ రకమైన గుండె నొప్పి లక్షణాలు చాతి బిగుసుకున్నట్లు ఉండటం,ఎడమచేయి తిమ్మిరి లేదా నొప్పిగా ఉండటం, వీపు క్రిందిభాగము మీద దవాడల్లో నొప్పిఆహారము జీర్ణము కాక పోవటము ఛాతీపై పెద్ద బరువు పెట్టినట్లు ఉండటము శ్వాస సరిగా జరగకపోవటం మొదలైనవి. ఈ పరిస్తుతులలో రోగి స్పృహలోనే ఉంటాడు చాలా మంది బాధితులు కోలుకొని సాధారణజీవితము గడపగలరు కానీ సకాలములో సరియైనచికిత్స అందాకా ముందుంటుల మంది చనిపోతున్నారు ఈ గుండె నొప్పి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కు దారి తీస్తుంది. గుండెనొప్పికి చికిత్స ఆంజియోప్లాస్టీ ఇది మూసుకున్న రక్తనాళాలను మెడికల్ బెలూన్ వలన తెరిపిస్తుంది. ఆ తరువాత స్టెంట్ ధామణిలో ఉంచి ధమని మూసుకుపోకుండా చూడవచ్చు కొన్ని సందర్భాలలో త్రంబోలైటిక్స్ అనే మందుల ద్వారా క్లాత్ ను తొలగించవచ్చు. నైట్రోగ్లిజరిన్ అనే మందు చాతి నొప్పి తగ్గటానికి వాడతారు. ఇవండీ గుండెనొప్పి, కార్డియాక్ అరెస్ట్ కు సంబంధించిన వివరాలు క్లుప్తముగా ,సాధారణ ప్రజలకు అర్ధము అయేటట్లుగా ఈ వివరాలు అందించాను ఏది ఏమైనప్పటికి అలవాట్ల ద్వారా గుండెనొప్పిని దూరము చేయవచ్చు. ధూమపానం మధ్యపానమునకు దూరముగా ఉండటం, ఎక్కువగా క్రొవ్వు కలిగిన ఆహారాన్ని తగ్గించటము ఒత్తిడి ఆందోళనలను తగ్గించుకోవటం మొదలైన ముందస్తు జాగ్రత్తలు తీసుకొని గుండె నొప్పి ప్రమాదం నుండి మనలను మనము రక్షించుకోవచ్చు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రచార రధాన్ని ప్రారంభించిన శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రజల్లో విద్యుత్ పొదుపు పై అవగాహన కలిపించడానికి స్థానిక యన్. జి.ఓ సంస్థ ప్రెసిడెంట్ ఆర్ .కె. దుర్గ పద్మజ ఏర్పాటు చేసిన ఆడియో తో కూడిన ప్రచార రధాన్ని నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా శాసనసభ సభ్యులు మాట్లాడు తూ విద్యుత్ పొదుపు పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని,అవసరం లేని సమయంలో ఫ్యాన్లు, టి. వి లు పనిచేయడం వల్ల కరంటు వాడకం పెరిగి బిల్లు అధికంగా వస్తుంది అని, దీనివల్ల మనకు తెలియకుండానే ఎక్కువ కరంటు బిల్లును చెల్లింపు చేయవలసి ఉంటుంది అని దీనిని నివారించడానికి అవసరం లేని చోట విద్యుత్ స్విచ్చాఫ్ చెయాలి అని ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 24×7 విద్యుత్ ఏర్పాటు చేస్తున్నారు అని పేర్కొన్నారు అంతేకా కుండా విద్యుత్ చార్జీలు పెంచకుండా






వినియోగదారుల కు మెరుగైన సేవలు అందించు చున్నారు అని, యస్. సి. యస్. టి గృహ విద్యుత్ వాడకం దారులకు రెండు వందల యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నాము అని, వ్యవసాయ విద్యుత్ వాడకం దారులు తమ జేబులో నుండి ఒక్క రూపాయి కూడా చెల్లింపు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ బిల్లు మొత్తం నగదు బదిలీ పథకం ద్వారా చెల్లింపు చేస్తుంది అని,జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో ఇంధన పొదుపు పై ప్రజల్లో అవగాహన కోసం యన్. జి. ఓ లు ముందుకు వచ్చిన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు సాంబశివరావు, కోటేశ్వరరావు, బాషా, బంగారయ్య లు పాల్గొన్నారు.


## రైతుల దీక్ష కు మద్దతుగా నకరికల్లులో నిరసన




నకరికల్లు. ప్రజాపాలన : మండల కేంద్రమైన నకరికల్లు లో ఢిల్లీలో నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని రైతులు చేపడుతున్న దీక్షకు మద్దతు పలుకుతూ మండల కేంద్రమైన నకరికల్లు లో , ఎంఐఎం పార్టీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్య వేదిక, సిపిఐ సిపిఎం రైతు కూలీ సంఘాలు ఏ ఐ కె ఎస్ పి డి ఎం వామపక్షాలు, మరియు మహిళా సంఘాలు ఆధ్వర్యంలో లో నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ సత్తెనపల్లి ఇంచార్జ్ షేక్ మౌలాలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాల వల్ల కార్పొరేట్ వ్యక్తుల ప్రాబల్యం పెరిగిపోతుందని కనీస మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని భారతదేశంలో 70 నుంచి 80 శాతం ఉన్న చిన్న సన్నకారు రైతులు ఒప్పంద వ్యవసాయంలో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతారని రైతు గిడ్డంగుల నీ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతాయని రైతులు న్యాయపరమైన చిక్కుల్లో న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుంది అని ఈ చట్టాల వల్ల రైతు ఆత్మహత్యలు ఆగుతాయా? అని ఆయన ప్రశ్నించారు అదేవిధంగా ఏ ఐ కె ఎస్ రాష్ట్ర నాయకులు టీ శాస్త్రి మాట్లాడుతూ వ్యవసాయానికి రైతులకు నష్టం చేకూర్చే 3 విధాల ను రద్దు చేయాలని అదేవిధంగా అన్నదాతలు కేంద్రానికి వారి బాధలను చెప్పుకోవటానికి ఢిల్లీ వెళుతుంటే మార్గమధ్యంలో వారిని ఢిల్లీకి వెళ్లకుండా రోడ్లకు పెద్ద పెద్ద బండరాళ్లు ను అడ్డుపెట్టి ముళ్ళ కంచెలు వేసి వాళ్లని హింస పెట్టడం చాలా దారుణమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘ మండల కార్యదర్శి ఎస్ రామాంజి నాయక్ సిపిఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి ఈ ఊరి లక్ష్మారెడ్డి మహిళా సంఘం నాయకురాలు బాలమ్మ బాయ్ పి డి యం నాయకులు షేక్ మస్తాన్ వలి మరియు యు.ఎస్ సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల ఐక్యవేదిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటపాటి వీరాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు మండల అధ్యక్షులు చుట్టు బుజ్జి రా బండి నాగేశ్వరరావు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శాలివాహనుల కార్తీక వన సమారాధన

- ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేషన్ చైర్మన్
- గౌరవ అతిథులుగా పలువురు ప్రముఖులు
- ఇన్చార్జి కమిషనర్, డాల్ఫిన్ శ్రీనులకు ఘన సన్మానం



చీరాల(ఒంగోలు) : చీరాల నియోజకవర్గ శాలివాహనుల(కుమ్మరుల) కార్తీక వన సమారాధన కార్యక్రమం వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాలివాహనుల(కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, కార్పొరేషన్ డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, చీరాల మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ పుసులూరి యేసయ్య, విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల జిఎం.పట్టాభి దానయ్య, ప్రముఖ న్యాయవాది చాదరాజుపల్లి మస్తాన్ రావు,మాజీ కౌన్సిలర్ కళ్ళగుంట అంజమ్మ, ఉపాధ్యాయసంఘ ప్రముఖులు వెంకటేశ్వరరావు, మస్తాన్‌రావు, ఆహ్వాన కమిటీ సభ్యులు మండేపూడి భాస్కర్, మందారపు వెంకయ్య, యర్రవరపు వెంకట్రావు, యర్రవరపు వెంకట్రావు,ఉప్పలపాటి దుర్గారావు, మోదుకూరి వెంకయ్య, యర్రవరపు వెంకటేష్, మందారపు శ్రీనివాసరావు, శంకరరావు ,ప్రముఖులు పాల్గొన్నారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ అధ్యక్షతన చిన్నగంజాం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ ఐ పనిచేస్తూ, ఎస్సై గా పదోన్నతి పొందిన జి.శ్రీనివాసరావు(డాల్ఫిన్ శ్రీను)ను, కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్‌లతో పాటు అతిథులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు రకాల పోటీలు వివిధ రకాల పోటీలు విశేషంగా అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

# కరోనాకు తోడైన కల్తీ భూతం!



## ప్రమాదకరంగా మారుతున్న ఆహారం

విజయవాడ ప్రజా పాలన : మనిషి ఆరోగ్యంగా జీవించేందుకు పోషక విలువలున్న, నాణ్యమైన ఆహారం అవసరం. కరోనా వైరస్ సృష్టిస్తున్న సంక్షోభం మానవాళిలో ఆరోగ్యంపై అవగాహనను పెంచింది. ఈ నేపథ్యంలో పోషకాలున్న ఆహారానికి ప్రాధాన్యమూ పెరిగింది. మరోవైపు ప్రపంచాన్ని చుట్టుముడుతున్న కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలు, ఉత్పత్తులు ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో, లేదా స్థిరంగా ఉంచడంలో పోషక విలువలున్న ఆహారం ఎంతగా ఉపకరిస్తుందో- దాన్ని క్షీణింపజేయడంలో నాసిరకం, కల్తీ ఆహారం అంతకంటే వేగంగా ప్రభావం చూపుతుంది. కొవిడ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వ్యాపార వర్గాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆహార తయారీ పరిశ్రమల్లో అత్యంత పరిశుభ్రమైన వాతావరణం ఉండాలి. అక్కడ పని చేసే కార్మికులు పీపీఈ కిట్లు ధరించి, కొవిడ్ నిబంధనలు పాటిస్తూ కనీసం ఒకరికొకరు ఒక మీటరు దూరంలో ఉండాలి. కానీ ఈ మార్గదర్శకాలు మనదేశంలో ఎంతవరకూ అమలవుతున్నాయన్నదే చర్చనీయాంశం.

### కాదేదీ కల్తీకనర్హం...

ప్రపంచ సురక్షిత ఆహార సూచీ-2019లో సింగపూర్ 87.4 స్కోరుతో మొదటిస్థానంలో ఉండగా, ఐర్లాండ్ (84), అమెరికా (83.7) తరవాతి స్థానాల్లో ఉన్నాయి. భారత్ 58.9 స్కోరుతో 72వ స్థానంలో ఉండటం గమనార్హం. దీన్ని బట్టి దేశంలో సురక్షిత ఆహారాన్ని ప్రజలకందించాల్సిన బాధ్యతను పోషించడంలో ప్రభుత్వాల వెనకబాటుతనం ప్రస్ఫుటమవుతోంది. పలురకాల మార్కెట్లలో విక్రయించే ఉత్పత్తులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, వాటి నాణ్యత, స్వచ్ఛతలకు భరోసా ఉందా అని లోతుగా పరిశీలిస్తే ఒళ్లు గగుర్పొడిచే ఎన్నో అంశాలు వెలుగుచూస్తాయి. ఇటీవల శాస్త్ర పర్యావరణ కేంద్రం (సీఎస్ఈ) ప్రముఖ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న తేనెను పరిశీలించి సుమారు పది బ్రాండ్‌ల తేనెలో కల్తీ ఉన్నట్లు స్పష్టం చేసింది. ఆ కల్తీని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) రూపొందించిన దేశీయ ప్రామాణిక పరీక్షలు సైతం కనిపెట్టలేవని వెల్లడించడం గమనార్హం. కంపెనీలు ఎంతో నేర్పుగా, చట్టానికి సైతం పట్టుబడని రీతిలో ఆహార పదార్థాల్లో కల్తీని చొప్పిస్తున్నాయనడానికి ఇది ప్రబల నిదర్శనం. నిత్యం వంటల్లో వాడే పసుపు, కారం, చక్కెర, బెల్లం, మిరియాలు, నూనె, తేనె... ఇలా చెప్పుకొంటూ పోతే కల్తీ చేయని పదార్థమే కనిపించదు. అనారోగ్య హేతువులైన ప్రమాదకర విషపదార్థాల కల్తీ చివరికి మనుషుల ప్రాణాలనే హరించే స్థాయిలో వేళ్లూనుకుపోయింది. సురక్షితమైన ఆహారంకోసం ప్రభుత్వం నిధులు వెచ్చించడం ఆర్థికవ్యవస్థకు మేలు చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత్‌ను అయిదేళ్ల ముందే అప్రమత్తం చేసింది. సంస్థకు చెందిన 'ఫుడ్‌బార్న్ డిసీజ్ ఎపిడమాలజీ రీసెర్చ్ గ్రూప్' అధ్యయనం ప్రకారం భారత్‌లో కలుషిత లేదా కల్తీ ఆహారంవల్ల వ్యాధుల బారిన పడుతున్నవారి సంఖ్య 2011లో సుమారు 10 కోట్లుబీ 2030 నాటికి వారి సంఖ్య 17 కోట్లకు చేరే అవకాశం ఉందని అధ్యయనం తేల్చింది. అంటే ప్రతి తొమ్మిది మందిలో ఒకరు ఆహారంలో నాణ్యతాలోపంవల్ల అనారోగ్యం పాలవుతారు. తక్కువ ధరకు లభించే నాసిరకం ఆహారోత్పత్తులను కొనుగోలు చేస్తూ, కల్తీ ఆహారానికి ఎక్కువగా బలయ్యేది నిరుపేద వర్గాలే కావడం బాధాకరం. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరులో ఇటీవల వందలాది ప్రజలు అకస్మాత్తుగా అస్వస్థతకు గురికావడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వెనక ఆహార కల్తీయే ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు. కొవిడ్ సంక్షోభంలో పారిశుద్ధ్యంపై ప్రభుత్వాలు, నిపుణులు పెద్దయెత్తున అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టినా, చాలా హోటళ్లు, టిఫిన్ సెంటర్లు యథాతథంగా పాతపద్ధతిలోనే పారిశుద్ధ్య నిబంధనలకు నీళ్లొదులుతున్నాయి. నిత్యం ఆస్పత్రులకు వచ్చే ప్రజల్లో సుమారు 20శాతం కల్తీ ఆహారం బారినపడి అనారోగ్యానికి గురైనవారేనని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

### కొరవడిన కార్యాచరణ

కల్తీ చేసి లేదా నాణ్యతను తగ్గించి ఆహారాన్ని విక్రయించడం వెనక ప్రధాన ఉద్దేశం లాభార్జనే. పాల చిక్కదనాన్ని పెంచడానికి ప్రమాదకరమైన రసాయనాలు వాడుతున్నారు. పండ్లను వేగంగా, అసహజ రీతిలో మగ్గించేందుకూ విషపూరిత రసాయనాలను వినియోగిస్తున్నారు. ఏటా ప్రపంచవ్యాప్తంగా జనాభాలో నాలుగు నుంచి అయిదు లక్షలమంది కల్తీ ఆహారం తినడంవల్ల రోగగ్రస్తులై మరణిస్తున్నట్లు అంచనా. కల్తీని అరికట్టేందుకు కఠిన చర్యలకు వెనకాడేది లేదంటూ పాలకులు, అధికారులు ప్రకటిస్తున్నా, దశాబ్దాలుగా కల్తీ వ్యాపారం పెరుగుతోందేగానీ, తగ్గడంలేదు. మన దేశంలో 2006లోనే సురక్షిత ఆహార ప్రమాణాల చట్టం తెచ్చారు. అది అమలవుతున్న తీరే ఏ మాత్రం సంతృప్తికరంగా లేదు. కల్తీ కేసుల నిందితుల్లో 16శాతానికే శిక్షలు పడుతున్నట్లు అంచనా. అందుకే అక్రమ వ్యాపారులు తమ సామ్రాజ్యాన్ని యథేచ్ఛగా విస్తరించుకుంటున్నారు. ప్రజలకు ఆహారాన్ని అందించడం ఎంత ముఖ్యమో- నాణ్యమైన, కల్తీలేని ఆహారం ఇవ్వడమూ అంతే కీలకమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఆహారంలో ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. కల్తీలను పసిగట్టగలిగేలా వినియోగదారుల్లో అవగాహన పెంచి, చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలి.

## నరసరావుపేట డి.ఎస్.పి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏ ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చార్వాక



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట డిఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర అధ్యక్షుడు చార్వాక అనంతరం నరసరావుపేట ఎంఐఎం నాయకులు కరీముల్లా ఆతిథ్యం తీసుకొని అలానే దళిత నాయకులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేషనల్ యువజన కాంగ్రెస్ అట్లూరి విజయ్ కుమార్ ఇంట్లో తేనేటి విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చార్వాక మాట్లాడుతూ 2021 జనవరి 5వ తారీఖున నరసరావుపేటలో దళితుల, మైనార్టీల, బీసీల, ముస్లిం మైనారిటీ క్రైస్తవ మైనారిటీల ఐక్య వేదిక ద్వారా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు కోసమై చర్చించడం జరిగింది, 2014, 2019, ఈ రాష్ట్రం పరిపాలించిన ప్రభుత్వాలు దళితులపై మైనారిటీలపై మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఒక రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని రూపురేఖలు చేయాలనే ఒక ఆలోచనతో ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే విధంగా, గౌరవించే విధంగా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అధికార ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో జరపడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏ ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక ని అట్లూరి విజయ్ కుమార్ వినుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ స్వగృహానికి విచ్చేసిన అధ్యక్షులు వారికి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ చార్వాక వారు మాట్లాడుతూ అట్లూరి విజయ్ కుమార్ లాక్ డౌన్ సందర్భంగా అనేకమైన సేవా కార్యక్రమాలు చేసి దళిత బడుగు బలహీన వర్గాల వారికి చేరువ అనేక కార్యక్రమాలు సేవలు అందించిన వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, ఇంకా మునుముందు వారి సేవా కార్యక్రమాలను బట్టి యువత విజయ్ కుమార్ ని ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలని మరీ ముఖ్యంగా ఉద్యమాలతో అందరము కలిసి ఉద్యమాలు చేసి ప్రజల మేలును పొందాలని చార్వాకం మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ చార్వాక లాంటి ఉద్యమనేత తో కలసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లు ఏకం చేయాలని ఒక ముఖ్య ఉద్దేశం తో ఉద్యమం చేయటం నాకు చాలా ఆనందంగా ఉంది ఆయన ఆశయ సాధనలో మేము అందరం కృషి చేస్తామని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ పిడతల రమాదేవి , ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కరిముల్లా , జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పల్లపు విజయ్ కుమార్ , రాష్ట్ర అధ్యక్షులు దళిత మహాసభ చెల్లి కిషోర్ పాల్గొన్నారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( అంబేద్కర్) సమావేశం




విజయవాడ, ప్రజా పాలన : విజయవాడలోని షిరిడీ లాడ్జి లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( అంబేద్కర్)ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సాదే డేవిడ్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( అంబేద్కర్)అధ్యక్షులు సాదే డేవిడ్ రాజు వివిధ జిల్లా నుండి వచ్చిన ముఖ్య నాయకులతో మాట్లాడుతూ పార్టీ నిర్మాణం,అభివృద్ధి విషయాలు చర్చించి పార్టీ ని ముందుకు తీసుకు వెళ్లే అంశాల పై అభిప్రాయాలు సేకరించి ,రాష్ట్ర కార్యవర్గం జిల్లాలలో గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయడానికి కృషిచేయాలని సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా కార్యదర్శి శ్రీ దేశరాజు పట్టాభి అధ్యక్షత వహించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జంగా గ్రేస్ మనీ,రాష్ట్ర యువజన రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రత్తిపాటి అంబేద్కర్,ప్రకాశం జిల్లా నాయకులు నీలం శ్రీను,కృష్ణా జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎ మాలతీ మరియు బాబూరావు,భవాని మొదలగు వారు హాజరయ్యారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి









నరసరావుపేట. ప్రజాపాలన : వైఎస్సార్సీపీ స్టూడెంట్స్ విభాగంలో ఆకాష్ & ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో బ్లైండ్ చర్చి నందు జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , మిట్టపల్లి రమేష్ , మద్ది రెడ్డి నర్సింహా రెడ్డి , సుబ్బారెడ్డి , చింతా కిరణ్ , జాన్ , సుజాత పాల్ , మురళి , భాస్కర్ రెడ్డి ,మరియు వైయస్సార్సీపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీకి సీఎం జగన్.. అమిత్ షాతో భేటీ

అమరావతి (ప్రజాపాలన) : ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రేపు (మంగళవారం) ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు సాయంత్రం 4గంటలకు తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బయల్దేరి హస్తినకు చేరుకోనున్నారు. పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సీఎం జగన్ కలవనున్నారు. ముఖ్యంగా రేపు రాత్రి 9 గంటలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో జగన్ భేటీకానున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అమిత్ షాతో చర్చించనున్నారు. సోమవారం సీఎం జగన్ పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలవరం నిధుల గురించి ప్రధానంగా అమిత్ షాతో జగన్ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## నాగవరపమ్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్


### మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించిన దేవస్థానం కమిటీ





వేటపాలెం(ఒంగోలు): శాలివాహనుల(కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ పి.యేసయ్య, లాయర్ మస్తాన్‌రావు, మాజీ కౌన్సిలర్ కళ్లగుంట అంజమ్మ తదితరులు, చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం రామన్నపేటలో వేంచేసి ఉన్న, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ పి యేసయ్య లను, దేవస్థానం కమిటీ చైర్మన్ అచ్చంశెట్టి భానుమూర్తి, డైరెక్టర్ బండ్ల బాబు, ఈవో శివనాగదాసులు మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించి, ప్రత్యేక పూజలు చేయించారు.

## ప్రమాద భరితంగా మారిన స్తంభం



ప్రజాపాలన పొన్నూరు : పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో ఉన్న కమ్యూనికేషన్ స్తంభం వరిగి పోయి ప్రమాద భరితంగా మారింది.కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న స్తంభం పాడైపోయి ఉంది.ఇటీవల నివర్ తుఫాను సమయంలో వీచిన గాలులకు స్తంభం ఒరిగి పోయి అక్కడ ఉన్న విద్యుత్ సర్వీస్ తీగలపై పడటంతో తీగలు పడిపోయాయి.ఈ ప్రాంతంలో నివసిస్తున్న ఇళ్లలో విద్యుత్ అందించే తీగలను ఆ సమయంలో మరమ్మత్తులు చేసి వాలి పోయిన కమ్యూనికేషన్ స్తంభం పై నుండి విద్యుత్ స్తంభానికి వైర్లను అమర్చడం జరిగింది.అయితే సదరు కమ్యూనికేషన్ స్తంభం అలాగే ఉంచడం వల్ల వైరుల్లో విద్యుత్ వల్ల స్తంభం ముట్టుకుంటే కరెంటు షాకు తగిలే ప్రమాదముందని స్థానికులు భయపడుతున్నారు.కావున వంగి ఉన్న కమ్యూనికేషన్ స్తంభాన్ని తొలగించాలని సంబంధిత శాఖ అధికారులకు కోరుతున్నారు.

## 200 మంది విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు



ప్రజాపాలన పొన్నూరు : కోవిడ్ ఆఫీసర్ డాక్టర్ రత్నబాబు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 200 మంది విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. సాధారణ పరీక్షల్లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల హెచ్ ఎం.వై. వెంకటేశ్వర్లు తెలియజేసారు. గుంటూరు నుండి మొబైల్ టెస్టింగ్ టీం ఆర్ టి పి సి కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీ లక్ష్మీ ,స్టాఫ్ నర్స్ సంతోషి కుమారి ,కొటేశ్వరమ్మ ,ఆశా ,ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు.

## తపాలా బీమా ఏజెంట్లకు 17న ముఖాముఖీలు

హైదరాబాద్, డిసెంబర్ 14 (పిఐబి) : తపాలా శాఖ బీమా, గ్రామీణ తపాలా బీమా ఏజెంట్లను నియమించేందుకు డిసెంబర్ 17న హైదరాబాద్ కవాడిగూడ గాంధీనగర్ లోని సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ముఖాముఖీలు నిర్వహించనున్నట్లు డివిజన్ అధికారి సంతోష్ నేత కైరంకొండ తెలిపారు. పదవ తరగతి విద్యార్హత తో 19-50 ఏళ్ళ లోపు వయస్సు కలిగిన నిరుద్యోగులు, మాజీ సైనికులు, అంగన్‌వాడీ సేవకులు, మహిళా మండలి సభ్యులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాధాన్యం ఉంటుందని సంతోష్ తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు :సీడీపీఓ




ప్రజాపాలన పొన్నూరు : అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ లు విధుల పట్ల నిర్లక్ష్యం ,అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఎస్.వెంకటరమణ పేర్కొన్నారు. పాత పొన్నూరు అంగన్వాడీ సెంటర్లో లబ్ధిదారులకు ఇచ్చే సరుకులు ఎక్కువగా ఉండటం పట్ల చర్యలు తీసుకున్నామని సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు.పుస్తకం లో నిల్వ ప్రకారం నాలుగున్నర కిలోలు బియ్యం ఉండాల్సిన స్థానంలో 15 కిలోలు బియ్యం కనుగొనడం జరిగిందని చెప్పారు.10.5 కిలోలు అధికంగా బియ్యం ఉందని వెల్లడించారు.దీనిపై సంజాయిషీ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. అలాగే కసుకర్రు గ్రామంలోని రెండు కేంద్రాలు తలుపులు మూసి ఉండటం గమనించామని తెలిపారు.ఆయా సెంటర్ల కార్యకర్తలకు , ఆయాలకు కూడా మెమోలు జారీ చేశామని చెప్పారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

## చిన్నారుల కళ్ళల్లో ఆనందం నింపడమే వారి బ్రతుకు తెరువు



పొన్నూరు ప్రజాపాలన : గత రెండు రోజులుగా పొన్నూరు పట్టణంలో క్రిస్మస్ పండుగ వాతావరణం ముందుగానే వెలుగు చూసింది.దీనికి కారణం పలు రకాల గాలి ఊదే బొమ్మలు విక్రయించే వారితో పట్టణంలో పండుగ శోభ సంతరించుకుంది. పసుపు ,బ్లూ ,పింక్ వంటి నిండైన రంగుల్లో బొమ్మలు విక్రయిస్తున్నారు. షుమారు 15 మంది సమూహం రాజస్థాన్ నుండి వచ్చి బొమ్మలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వలస పక్షులు.సంచార జాతికి చెందిన వారు.అయినా కూడా కష్టపడి వ్యాపారం చేసుకుంటు న్నారు.అయితే వీరు విక్రయించే బూరల బొమ్మలు ప్రజలను ఎంతో ఆకర్షిస్తున్నాయి. వీరిలో చిన్నారులు ,పెద్దవారు ఉన్నారు.అయితే మహిళలదే పై చేయి.మగవారు వీటిని బొంబాయి నగరంలో కొనుగోలు చేసి తీసుకు వస్తారు.అలా తెచ్చిన బూరలకు గాలి ఊది పొడవాటి కర్రకు గట్టి దారంతో కడతారు.ఇక వాటిని అమ్మే పని మహిళలదే.శని అది ,సోమ వారాల్లో పట్టణంలోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో వీరు వీటిని విక్రయిస్తున్నారు. ఎంతో ఆకర్షణీయంగా ఉన్న ఈ బెలూన్ బొమ్మలు కొనుగోలు చేయడానికి ఆ బాల గోపాలం పోటీ పడి మరీ ముందుకు వస్తున్నారు. చిన్నది బొమ్మ రూ 50 ,పెద్దది రూ 60 కి అమ్ముతున్నారు. రాజస్థాన్ ,జైపూర్ ప్రాంతానికి చెందిన వారుగా తెలిపారు.వీరు రోడ్లపైనే 15 మంది ఒక సమూహంగా చేరి ఒక్కో ఊరిలో కొన్ని రోజులు నివసిస్తామని తెలిపారు. బేరం సాగే వరకు ఉండి ,మరలా వేరే



ప్రాంతాలకు వెళ్లిపోతామన్నారు. ప్రస్తుతం తెనాలి ,గుంటూరు ఇప్పుడు పొన్నూరు వచ్చామని తెలియ జేశారు.ప్రభుత్వం సంచార జాతుల వారికోసం సంక్షేమ పథకాలు పెట్టాలని వారికి భద్రత ఏర్పాట్లు చేసేలా చట్టాలు తేవాలని కోరుతున్నారు.ఏదేమైననూ చిన్నారుల కళ్ళల్లో ఆనందం నింపుతున్నారు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రచార సామాగ్రి ని ప్రారంభించిన పద్మా జనార్ధన్ రెడ్డి

### చైర్మన్ మరియూ యమ్. డి సి. పి. డి. సి. యల్.



విజయవాడ....ప్రజాపాలన : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రజల్లో విద్యుత్ పొదుపు పై అవగాహన కలిపించడానికి యన్. జి.ఓ సంస్థ లు ముందుకు రావాలి అని సెంట్రల్ పవర్ డీస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ చైర్మన్ మరియూ మేనేజింగ్ డైరెక్టర్ పద్మా జనార్ధన్ రెడ్డి కోరారు.ఈ నెల14నుండి20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరుగుతాయని ఈ వారం రోజులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించటానికి మహిళ చే నడుపబడుతున్న యన్. జి. ఓ ముందుకు వచ్చి స్వచ్ఛంద ముగా ప్రచార సామాగ్రి ని తయారుచేసి సోమవారం ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ ప్రచార సామాగ్రి లో రీజినల్ లాంగ్వేజ్ లో తయారు చేసిన కరపత్రాలు, స్టిక్కర్స్, గోడ పోస్టర్స్, హ్యాండ్ బోర్డ్, విద్యుత్ పొదుపు పై అవగాహన కోసం తయారు చేసిన ఆడియో ఉన్నాయి. ఈ సందర్భంగా ఎన్జీవో ప్రెసిడెంట్ ఆర్ .కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ పవర్ సూచన మేరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో ఇంధన పొదుపు పై ప్రజల్లో అవగాహన కోసము కార్యక్రమాలు చే పట్టడడం జరిగింది అని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆకౌంట్స్ ఆఫీసర్ రామిరెడ్డి యన్. జి. ఓ సభ్యులు సాంబశివరావు, కోటేశ్వరరావు, బాషా, బంగారయ్య లు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన చినగంజాం ఏఎస్ఐ కి ఘన సన్మానం



చిన్నగంజాం(ఒంగోలు) : చిన్నగంజాం చేస్తున్న ఏఎస్ఐ గా పనిచేస్తున్న జి.శ్రీనివాసరావు (డాల్ఫిన్ శ్రీను)ను శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, చీరాల ఇన్చార్జి కమిషనర్ యేసయ్య, లాయర్ మస్తాన్‌రావు, మాజీ కౌన్సిలర్ కళ్లగుంట.అంజమ్మ, విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కాలేజీ జిఎం.పట్టాభిదానయ్య తదితరులు ఘనంగా సన్మానించారు. చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం రామన్నపేటలో వేంచేసి ఉన్న శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో జరిగిన చీరాల నియోజకవర్గ స్థాయి శాలివాహన(కుమ్మరి) కార్పొరేషన్ వన సమారాధన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. విధినిర్వహణలో అంకితభావంతో వ్యవహరిస్తూ, అందరికీ తలలో నాలుకలా కలిసి మెలిసి ఉంటూ, శాలివాహన ఆణిముత్యం ఎఎస్ఐ డాల్ఫిన్ శ్రీను, ఎస్సైగా పదోన్నతి పొందడం పట్ల అతిథులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శాలివాహన(కుమ్మరి) నియోజకవర్గ ఆహ్వాన కమిటీ ప్రతినిధులు, సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు

## వాడరేవు మత్స్యకారులను పరామర్శించిన ఎంపీ మోపిదేవి




చీరాల(ఒంగోలు) : వల వివాదంలో కటారివారిపాలెం మత్స్యకారులు వాడరేవు గ్రామంపై చేసిన దాడిలో గాయపడి చీరాల లో చికిత్స పొందుతున్న వాడరేవు మత్స్యకారులను ఎంపీ మోపిదేవి వెంకటరమణ పరామర్శించారు. మత్స్యకారుల వల్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో చర్చించి మత్స్యకారుల మధ్య సామరస్యపూర్వకమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరు తొందరపాటుకు గురికావద్దని సూచించారు. ఆయన వెంట ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఏఎంసీ మాజీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఉన్నారు.

### ఎంపీ మోపిదేవిను కలిసి చర్చించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి

మత్స్యకారుల సమస్యలను, గ్రామాల మధ్య వివాదం అంశాలను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, ఎంపీ మోపిదేవి వెంకటరమణను కలిసి చర్చించారు.చీరాల ఐకాన్ వైద్యశాలలో కటారివారిపాలెం మత్సకారుల దాడిలో గాయపడి చికిత్సలు పొందుతున్న ఓడరేవు మత్సకారులను పరామర్శించి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ లు మత్సకారులకు ధైర్యం చెప్పారు.

## ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ పర్యటన



(మొదటిపేజీ తరువాయి)

నిర్దేశించుకున్న ప్రకారం ఎఫ్ఆర్ఎల్ లెవల్ 45.72 మీటర్లు ఉంటుంద న్నారు. ఇందులో ఒక్క మిల్లీమీటరు కూడా తగ్గదు దీనిపై లేని పోని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు చెప్తున్నారన్న సీఎం. ఎత్తును తగ్గించడంలేదని ముఖ్యమంత్రి సమీక్షా సమావేశంలో స్పష్టంచేసిన పీపీఏ మెంబర్ సెక్రటరీ రంగారెడ్డి. ఇదే అంశాన్ని సమావేశంలో పలుమార్లు పునరుద్ఘాటించిన మెంబర్ సెక్రటరీ. డ్యాం కట్టడమే కాదు, అదే వేగంతో సహాయ పునరావాస కార్యక్రమాలూ చేపట్టడం కీలకమన్న సీఎం ఆర్అండ్ ఆర్ పట్టించుకోకపోవడంతో చిత్రావతి, గండికోట, కండలేరు డ్యాంలు కట్టినా సరే పూర్తిస్థాయిలో నిల్వ చేయలేకపోయామన్న ముఖ్యమంత్రి. చిత్రావతి డ్యాం సామర్థ్యం 10 టీఎంసీలు. కాని ఏరోజూ కూడా 3 టీఎంసీలు నింపలేదు. నాన్న చనిపోయాక ఆర్ అండ్ ఆర్‌ను పట్టించుకోలేదన్నారు. మన ప్రభుత్వం వచ్చాక రూ.240 కోట్లు ఇచ్చి 10 టీఎంసీలు నీటిని నిల్వచేశామన్నారు. గండికోట, కండలేరు విషయంలోకూడా అంతే. మనం వచ్చాక గండికోటలో 20 టీఎంసీల నీటిని నిల్వచేశాం. అందుకే పోలవరంలో కూడా ఆర్ అండ్ ఆర్‌కు అత్యంత ప్రాధాన్యత, ప్రాధాన్యతా క్రమంలో ఆర్ అండ్ ఆర్ ఇచ్చుకుంటూ ముందుకు పోతామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్రెడ్డి. దేశంలో ఎక్కడ డ్యాం కట్టినా మొదట ఏడాదే నీటిని పూర్తిస్తాయిలో నిల్వచేయరు, భద్రతా నియమాలను పాటించాల్సి ఉంటుందన్నారు. మొదటి ఏడాది 33 శాతం, రెండో ఏడాది 50శాతం, మూడో ఏడాది పూర్తిస్థాయిలో నిల్వ చేసే సిడబ్ల్యుసి నియమం దేశంలో ఉన్న అన్ని డ్యాంలకూ వర్తిస్తుందన్నారు. కాని, మనం పోలవరం 41.5 మీటర్ల తొలిదశలోనే మనం 120 టీఎంసీల నీటిని నిల్వచేస్తున్నామన్నారు. ఈమేరకు ఆర్ అండ్ ఆర్ వెంటనే పూర్తవుతుంది, తర్వాత నిల్వ పెంచుకుంటూ.. ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తిచేసుకుంటూ 45.72 మీటర్ల వరకూ వెళ్తామన్నారు. కాపర్ డ్యాం గ్యాప్‌లు మూసివేసే సమయంలో డెల్టాకు సాగునీరు, తాగునీటి కొరత రాకుండా ఎలాంటి ప్రత్యామ్నాయాలు అనుసరించాలన్నదానిపై కార్యాచరణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. వచ్చే ఏప్రిల్, మే నెలల్లో ఈ పనులు చేస్తున్నందున రైతులకు, తాగునీటికి ఇబ్బందులు రాకుండా తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు. దీనికి యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఇస్తామన్న ఇరిగేషన్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్న ఇరిగేషన్ అధికారులు. కార్యాచరణ ప్రణాళికను ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్న సీఎం. వారి అభిప్రాయాలనూ పరిగణలోకి తీసుకుని, పరిశీలన చేయాలన్నారు. డ్యాం నిర్మాణంలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఒక కమిటీనికూడా ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు. ఇరిగేషన్ అధికారులు, పీపీఏ, సీడబ్ల్యూసీకి చెందిన వారూ ఇందులో ఉంటారని వెల్లడి. డిజైన్లు, మోడళ్లు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ఈ ఏర్పాటన్న అధికారులు, దీనిపై సీఎంకు వివరించిన అధికారులు. బిల్లులు ఎప్పటికప్పుడు పూర్తిచేయాలన్న సీఎం. 2018 నాటి బిల్లులు కూడా పెండింగులో ఉన్నాయన్న సీఎం. అందుకనే చెల్లించాల్సిన బిల్లులను ఎప్పటికప్పుడు సమర్పించాలని, ఇందులో ఆలస్యం లేకుండా చూసుకోవాలని సీఎం ఆదేశం. గతంలో ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రకారం ఎప్పటికప్పుడు ప్రక్రియను పూర్తిచేస్తున్నామన్న అధికారులు. రీయింబర్స్ కాకుండా జాతీయ ప్రాజెక్టు హోదా రీత్యా కొంత అడ్వాన్స్‌ను పెట్టాల్సిన అవసరం ఉందన్న ఇరిగేషన్ అధికారులు. ఆమేరకు పీపీఏ దృష్టిసారించాలన్న ఇరిగేషన్ అధికారులు. కేంద్రం నుంచి బకాయిలు లేకుండా, ఎప్పకటిప్పుడు చెల్లించేలా ప్రయత్నాలు చేస్తున్నామన్న సీఎం. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ ( నాని), నీటిపారుదలశాఖ మంత్రి అనిల్ కుమార్, సమాచార, రవాణాశాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బీసీ వెల్ఫేర్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నీటిపారుదలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాద్ దాస్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పలువులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

## మిల్క్ ట్యాంకర్ ను ఢీకొని ప్రమాదానికి గురైన కారు




గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండలంలోని తెట్టు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున వేగంగా వస్తున్న కారు నెమ్మదిగా వెళ్తున్న మిల్క్ ట్యాంకర్ను వెనుక వైపు నుంచి ఢీ కొట్టడంతో ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో మిల్క్ ట్యాంకర్ నెంబర్ ఏపీ03టిసి6777, పొదిలి నుంచి తిరుపతి వైపు వెళ్తున్న సందర్భంగా వెనుకవైపు నుంచి వస్తున్న ఏపీ39ఎఫ్‌వై6828 నంబర్ గల కారు తెట్టు జాతీయ రహదారిపై ఉన్న న్యూ భారత్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ట్యాంకర్ ను ఢీకొని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్కి లోపల ఉన్న పాసింజర్లు ఇద్దరు ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర రక్త స్రావంతో కూడిన గాయాలతో రక్తసిక్తమైనారు.కారు డ్రైవర్ నత్యబాబు(45), ఈస్ట గోదావరిజిల్లా కోరుకొండసత్యన్నారాయణ(57), లను 108కి ఫోన్ చేసి కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుడ్లూరు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మనం-మనపరిశుభ్రత పై అవగాహన






గుడ్లూరు (ప్రజాపాలన) : గుడ్లూరు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లోని రైతుభరోసా కేంద్రాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారులు,కందుకూరు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎం.శేషగిరిరావు, ఎ.ఒ. గీత ప్రకాష్ గారు సాలిపేట రైతుభరోసా కేంద్ర పరిధిలో మనం-మనపరిశుభ్రత పై గ్రామంలో సంచరించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ.డి.ఎ.మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఇంటి నుంచి వెలువడే వ్యర్థాలను ప్రోగుచేసి ఎరువుగా మార్చుకుని వాటిని పంటలకు ఉపయోగించాలని చూసించారు. ఇళ్లల్లో వెలువడే వ్యర్థాలను తడి, పొడి వ్యర్థాలుగా వేరుచేసి వాటి నుంచి వర్మీ కంపోస్టు, దెప్ కంపోస్టులను తయారు చేసి వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. పంటలకు ఎక్కువగా క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని, సేంద్రియ ఎరువులను మాత్రమే పంటలకు వాడాలని చూసించారు. ఏ.ఒ.గీత ప్రకాష్ మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకం ద్వార పండించిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ వున్నదని తెలిపారు.అనంతరం నాడెప్ కంపోస్టు, వర్మి కంపోస్టు తయారీ, వినియోగించడం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఎ.ఒ.గారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కోవిడ్-19 రాకుండా మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించాలని కోరారు. దోమలు వృద్ధి కాకుండా నీటిగుంటలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వినియోగించని నీటి తొట్టెలను బోర్లించాలని తెలిపారు. అలాగే వాడిన కొబ్బరి బొండాలను పగలకొట్టి వేయాలని చూసించారు. తద్వార దోమలు పెరగవని తెలిపారు. కాసి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ (పాడా) పై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ సమీక్ష

### కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు, పలువురు అధికారులు హాజరు



అమరావతి (ప్రజాపాలన) : పులివెందుల, మైదుకూరు, కమలాపురం, రాయచోటి నియోజకవర్గాలతో పాటు, కడప నగరంలో పలు అభివృద్ధి పనులపై సమావేశంలో వివరించిన అధికారులు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో తొలిసారిగా పూర్తిస్థాయిలో 10.14 టీఎంసీల నీరు నిల్వ చేసినట్లు అధికారుల వెల్లడి. ఈఏపీ కింద గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.184 కోట్లతో 76 రహదారుల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నట్లు అధికారుల వెల్లడి.అన్ని రంగాలలో పనులు చేపడుతూ, దశల వారీగా పులివెందులను మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేయాలన్న సీఎం సమీక్ష సందర్భంగా సీఎం వైయస్ జగన్.

### పనుల్లో జాప్యం ఉండొద్దు:

ఎక్కడైనా భూమి పూజ (ఫౌండేషన్) చేసిన తర్వాత వీలైనంత త్వరగా పనులు మొదలు కావాలి. పనుల్లో ఏ మాత్రం జాప్యం జరగకూడదు. నిర్ణీత వ్యవధిలోగా వాటిని పూర్తి చేయాలి. అలాగే పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దు. సాగు నీటి కింద మంజూరైన వివిధ పనులకు జ్యుడీషియల్ ప్రివ్యూ వేగంగా పూర్తి చేసి టెండర్లు పిల్చి పనులు మొదలు పెట్టాలి.



### జాతీయ రహదారి ప్రమాణాలతో..:

ముద్దనూరు-కొడికొండ చెక్‌పోస్టు రహదారి చాలా కీలకమైంది. ఇది చాలా ముఖ్యమైన రహదారి. నిత్యం రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి జాతీయ రహదారి మాదిరిగా ముద్దనూరు-కొడికొండ చెక్‌పోస్టు రహదారిని నిర్మించండి.

### మోడల్‌టౌన్‌గా పులివెందుల:

అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్ నిర్మాణం, సిటీ సెంటర్, సెంట్రల్ బోలీవార్డు, స్లాటర్ హౌజ్‌ల నిర్మాణం. అన్ని లేఅవుట్లలో నీటి సరఫరాతో పాటు, సీవరేజ్ పనులు. రింగ్ రోడ్‌ను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలి. చేపట్టిన ఏ పని అయినా, దీర్ఘకాలం ఉండేలా చేయాలి. నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

### ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు:

వేంపల్లిలో రూ.92 కోట్లతో భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనులకు ఆమోదం. పనులు చేసినప్పుడు కూడా మొత్తం ఒకేసారి మొదలు పెట్టకుండా, దశల వారీగా చేయండి. అంతటా ఒకేసారి గుంతలు తవ్వి పనులు చేపడితే, అవి పూర్తయ్యే సరికి చాలా టైమ్ పట్టి, మొత్తం గుంతలే కనిపిస్తాయి. కాబట్టి ఒక దగ్గర పని మొదలు పెట్టి.. ఆ పని పూర్తి చేసి, ఆ తర్వాత మరో దశకు వెళ్లండి.

### ఆలయాలు అభివృద్ధి:

గండి క్షేత్రం వీరాంజనేయ స్వామి ఆలయంలో రూ.21 కోట్లతో పనులు. 24 దేవాలయాల పునర్నిర్మాణంతో పాటు, కొత్తగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో 26 ఆలయాల నిర్మాణం. ఇంకా.. తొండూరులో బాలికల బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు. పులివెందుల, వేంపల్లిలో రైతు బజార్లు, పులివెందులలో క్రికెట్ స్టేడియమ్ నిర్మాణం. కడపలో క్రికెట్ స్టేడియమ్‌లో ఫ్లడ్ లైటింగ్ వ్యవస్థ పనులకు శ్రీకారం. కడపలో రైల్వే స్టేషన్, రిమ్స్ రోడ్ల అభివృద్ధి. నగరంలో అత్యంత ప్రధానమైన 4 రహదారులను రూ.217 కోట్ల వ్యయంతో తొలి దశలో అభివృద్ధి. కడప విమానాశ్రయంలో నైట్ ల్యాండింగ్ జరిగేలా రన్ వే విస్తరణ. అందు కోసం 47 ఎకరాల భూసేకరణ చేసి ఎయిర్‌పోర్టు అథారిటీకి అప్పగించాలన్న సీఎం.

### బుగ్గవంక ప్రొటెక్షన్ వాల్:

బుగ్గవంక ప్రాంతంలో 10 కి.మీ ప్రొటెక్షన్ వాల్‌కు గానూ, వైయస్సార్ హయాంలో 7 కి.మీ పూర్తి. మిగిలిన 3 కి.మీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంతో పాటు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు అదనంగా రూ.50 కోట్లు మంజూరు. 24న ఇర్మా-ఏపీ: రాష్ట్రంలో ఇర్మా-ఏపీ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ ఆనంద్-ఏపీ) ఏర్పాటు. ఈనెల 24న సంస్థ ఏర్పాటుకు శిలా ఫలకం ఆవిష్కరణ. పులివెందులలోని ఏపీ-కార్ల్ సంస్థలో ఇర్మా-ఏపీ ఏర్పాటు.

## ఉదాసీనత వహించే అధికారులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్



గుంటూరు, డిసెంబర్ 14-2020 (ప్రజాపాలన) : పేదలందరికీ ఇళ్ళ పథకంకు సంబంధించి లే అవుట్ల అభివృద్ధి పెండింగ్ పనులను పూర్తి చేయడంలో ఉదాసీనత వహించే అధికారులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్, సంయుక్త కలెక్టర్ (రైతు భరోసా, రెవెన్యూ) ఎ.ఎస్.దినేష్ కుమార్ తో కలిసి గుంటూరు, నరసరావుపేట, తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం లే అవుట్ అభివృద్ధి పనులపై తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల వారీగా ప్రస్తుత స్థితిలో ఉన్న పేదలందరికీ ఇళ్ళ పథకం లే అవుట్ ఫోటోలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చేసిన లే అవుట్లలో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి, అవసరమైన ప్రదేశాలలో లెవలింగ్ చేసి అంతర్గత రహదారులను చదును చేయాలన్నారు. అభివృద్ధి పనులను డిసెంబర్ 25 నాటికి పూర్తి చేసి ఇళ్ళ పట్టాల పంపిణికి అనుగుణంగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం చేయాలన్నారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి కాకపోతే సంబంధిత మండల ఎంపీడీవో, తహశీల్దారు, ఏపీవోలు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆశించిన స్థాయిలో పనుల పురోగతి లేని లే అవుట్ల పనులపై సంబంధిత రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్లు, ఆర్ డి ఓ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి రోజు పనుల నిర్వహణను పర్యవేక్షించి మండల స్థాయి అధికారులకు సూచనలు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సి చంద్రశేఖరరెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసరెడ్డి, పంచాయితీరాజ్ ఎస్ఈ నతానియేల్, కలక్టరేట్ ఏ.ఓ మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సినేషన్‌కి అన్ని చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్



గుంటూరు, డిసెంబర్ 14-2020 (ప్రజాపాలన) :- జిల్లాలో కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌కి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ మినీ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఐ శామ్యూల్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కోవిడ్ -19 వ్యాక్సిన్ ప్రజలకు అందించడం కోసం నేషనల్ ఎక్స్పర్ట్ వ్యాక్సిన్ అడ్మినిస్ట్రేషన్ కోవిడ్ -19 (ఎన్ ఇ వి ఎ సి ) వ్యాక్సిన్ గ్రూప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ కు సంబంధించి పది వ్యాక్సిన్లు ఫేజ్ -3 ట్రైల్స్ జరుగుతున్నాయని, ఇప్పటికే ఒక వ్యాక్సిన్ వేయడానికి అనుమతులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ ని ప్రాధాన్యత క్రమంలో ఇచ్చేందుకు ఎన్ ఇ వి ఎ సి అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. దీని ప్రకారం వ్యాక్సిన్ పంపిణికి రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక స్టీరింగ్ కమిటీ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్కోర్స్ కమిటీ, రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ పంపిణికి అన్ని శాఖల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ వ్యాక్సినేషన్ సెల్ ను వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ టాస్కోర్స్ కమిటీ, పట్టణ ప్రాంతాలలో మునిసిపల్ కమీషనర్ అధ్యక్షతన టాస్కోర్స్ కమిటీ, మండల స్థాయిలో తహశీల్దారు అధ్యక్షతన టాస్కోర్స్ కమిటీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో కోవిడ్ -19 వ్యాక్సిన్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 52 లక్షల మంది ప్రజలున్నారని, వీరికి కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రాధాన్యత క్రమంలో కోవిడ్ -19 వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాక్సినేషన్ ను మొదటి ప్రాధాన్యత హెల్త్ కేర్ విభాగంలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండవ ప్రాధాన్యతలో ఫ్రెంట్ వర్కర్స్ విభాగంలో ఉన్న పోలీసులు, మునిసిపాలిటిలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడవ ప్రాధాన్యత క్రమంలో 50 సంవత్సరాలు దాటిన వారికి, 60 సంవత్సరాల లోపు ఉన్న దీర్ఘకాలిక రోగులకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత క్రమంలో వ్యాక్సిన్ ఇచ్చేందుకు హెల్త్ కేర్ వర్కర్స్ విభాగంలోని 164 ప్రభుత్వ ఆసుపత్రులు, 1623 ప్రైవేటు ఆసుపత్రులలోని వైద్యులను సుమారు 33 వేల నుండి 35 వేల మంది వివరాలను కోవిడ్ వ్యాక్సిన్ సరఫరా కోసం రూపొందించిన " కోవిన్ యాప్ " లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు వైద్యశాలలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను అందించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు సూచించడం జరిగిందన్నారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ రీజినల్ స్టోర్ ను గుంటూరు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుండే గుంటూరు, ప్రకాశం, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాలకు వ్యాక్సిన్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ ను 2 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 8 డిగ్రీల ఉష్ణోగ్రత ల మధ్య నిల్వ చేయాల్సి ఉన్నందున, అవసరమైన ఫ్రీజర్లు, వాక్ ఇన్ కూలర్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సమకూరుస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ప్రస్తుతం ఉన్న ఫ్రీజర్ తో పాటు మరో ఫ్రీజర్ ను ఏర్పాటు చేస్తున్నారని, మరో మూడు క్రొత్త కూలర్లు సరఫరా చేస్తున్నారన్నారు. వ్యాక్సిన్ కు సంబంధించి డ్రై స్పేస్ మెటిరియల్ నిల్వ కోసం ఆర్ అండ్ బి విభాగం ఆధ్వర్యంలో గోడౌన్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. వ్యాక్సిన్ కేంద్రాలను బోధనాసుపత్రులలోను, జిల్లా ఆసుపత్రులలోను, కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్లలోను, ప్రైమరీ, అర్బన్ హెల్త్ సెంటర్లలోను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వ్యాక్సిన్ కేంద్రంలోను వెయిటింగ్ రూము, వ్యాక్సినేషన్ రూము, అబ్జర్వేషన్ రూము ఉంటాయన్నారు. వ్యాక్సినేషన్ టీములో 5 సభ్యులుంటారన్నారు. కోవిడ్ -19 వ్యాక్సిన్ అన్ని వర్గాల వారికి అందిన తరువాత వారిలో యాంటి బాడీస్ వృద్ధి చెందుతున్నాయని నిర్ధారణ అయ్యేవరకు ప్రజలందరూ కరోనా వైరస్ వ్యాప్తి నివారణ చర్యలను, ముందస్తు జాగ్రత్త చర్యలను నిర్లక్ష్యం చేయకుండా ఖచ్చితంగా పాటించాలన్నారు. చేతులు తరచుగా శుభ్రపరచుకోవడం, మాస్కు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో ఆరు అడుగుల భౌతిక దూరం పాటించడం తప్పని సరిగా చేయాలన్నారు. కోవిడ్ -19 సెకండ్ వేవ్ జనవరి 15 తరువాత వచ్చే అవకాశం వుందని నిపుణులు హెచ్చరిస్తున్నారని, సెకండ్ వేవ్ ను సమర్ధవంతంగా తిప్పి కొట్టేందుకు ప్రజలందరూ కోవిడ్ -19 నిబంధనలు పాటించాలన్నారు. జిల్లాలో కోవిడ్ -19 వ్యాప్తి చెందిన తరువాత తొలిసారిగా సోమవారం 50 కంటే తక్కువగా 24 కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. విలేకరుల సమావేశంలో సంయుక్త కలెక్టర్ (అభివృద్ధి, సచివాలయాలు) పి. ప్రశాంతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. జే.యాస్మిన్, జిల్లా ఇమ్యునేషన్ అధికారి చుక్కా రత్నమన్మోహన్ పాల్గొన్నారు.

## అన్ని జిల్లాల సిపి/డిఐజి/ ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్





గుంటూరు (ప్రజాపాలన) : మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి గౌరవ డిజీపీ గౌతమ్ సవాంగ్ ఐపీఎస్ టెక్నికల్ డి జి పాల్ రాజు, రాజా శేఖర్ బాబు ఐపీఎస్ మరియు దిశా చట్టం ఇన్ చార్జి శ్రీమతి దీపీక ఐపీఎస్ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ద్వారా ఎంపిక కాబడిన పట్టణ ప్రాంతాల్లో/ గ్రామీణ ప్రాంతాల్లో పని చేయుచున్న మహిళా సంరక్షణ కార్యదర్శిలు చేయు విధులు మరియు ఇతర పనులు పరిశీలించి వారిని పోలీసులు కూడా వారితో ఏఏ డ్యూటి లు చేయించుకోవాలి అనే విషయాన్ని గౌరవ డిజీపీ గౌతమ్ సవాంగ్ ఐపీఎస్ అన్ని జిల్లాల సిపి/డిఐజి/ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ప్రతి పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో, గవర్నమెంటు వారు ఒక ముఖ్యం ఉద్దేశ్యంతో ఈ గ్రామ సంరక్షక కార్యదర్శి లను ఎంపిక చేయడం జరిగింది, అదేవిధంగా ఈ గవర్నమెంటు మహిళా పట్ల రక్షణ కోసం టాప్ ప్రైయారిటీ ఇస్తుంది అందుకు ఉదాహరణ దిశా చట్టం, దిశా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది గవర్నమెంటు వారు అమలు పరుస్తోన ప్రతి పథకం గ్రౌండ్ లెవెల్ కి పంపటం జరిగడం కోసం మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గుంటూరు అర్బన్ జిల్లా ఎస్పీ ఆర్ ఎన్ అమ్మి రెడ్డి ఐపీఎస్‌తో పాటు అడిషనల్ ఎస్పీ డి గంగాధర్ క్రైమ్స్ అడిషనల్ ఎస్పీ మనోహార్ రావు, దిశా/ మహిళా పోలీస్ స్టేషన్ డి ఎస్ పి రవి కుమార్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి బాల సుందరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత మాజీ కార్పొరేటర్ ఆకస్మికంగా మృతి



విజయవాడ (ప్రజాపాలన) : సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంభసభ్యుడు, మాజీ కార్పొరేటర్, సీనియర్ నేత ఆత్కూరి రవికుమార్ సోమవారం ఆకస్మికంగా గుండెపోటుతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా వారి భౌతికకాయాన్నీ సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంభ సభ్యులకు సానుభూతి తెలిపిన బొండా శ్రీనివాస రావు, బొండా సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ కంచుకోట కృష్ణలంక ప్రాంతం: దేవినేని అవినాష్



విజయవాడ (ప్రజాపాలన) : తూర్పు నియోజకవర్గ పరిధిలోని కృష్ణలంక ప్రాంతంలోని 7 డివిజన్ లు కూడా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్ తెలిపారు. సోమవారం స్థానిక 22 వ డివిజన్, మలేరియా హాస్పిటల్ వద్ద పర్యటించిన ఆయన 10 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న రంగారావు విధి రోడ్డు కు శంకుస్థాపన చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ మొదట నుండి కూడా ఈ ప్రాంతంలో వైస్సార్సీపీ కి మంచి పట్టు ఉందని అందుకే గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడి శాసనసభ్యుడు ,స్థానిక నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదు, 3 సంవత్సరాల క్రితం రోడ్లు తవ్వేసి అలాగే వదిలేశారని, ప్రజలు అవస్థలు పడుతూ ఎన్నిసార్లు మొత్తుకొన్న పెడచెవిన పెట్టారని దుయ్యబట్టారు. అందుకే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డివిజన్ నాయకులు రోడ్డు సమస్య గురించి తన దృష్టికి తీసుకురాగానే వెంటనే సంబందిత మంత్రివర్యులు, అధికారులు ద్వారా 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు, రంగారావు విధి రోడ్డు శంకుస్థాపన చేయడంతో పాటు రేపటి నుండే పనులు మొదలుపెట్టి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా ఇక్కడి పెద్దలు కోత మిషన్ రోడ్డు, గంగానమ్మ గుడి రోడ్డు సమస్యలు గురించి తెలిపారని ,వాటికి కూడా 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు, సాధ్యమైనంత వరకూ త్వరగా వాటి పనులు కూడా మొదలుపెడతామని చెప్పారు. ఈ డివిజన్ లో సమర్థమైన యువ నాయకత్వం ఉందని వారు మొన్న కరోనా సంక్షోభ సమయంలో,ఇప్పుడు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చి వారు తీరుస్తున్నారు అని,కరోనా లాక్ డౌన్ లో ప్రజలు ఉపాధి లేక అవస్థలు పడుతుంటే టీడీపీ నాయకులు ఇళ్లకు తాళాలు వేసుకొని దాక్కుంటే, కొండారెడ్డి తమ సొంత నిధులు తో దాదాపు 10వేల కుటుంబలకు గుడ్లు,కూరగాయలు పంపిణీ, నిత్యం అన్నదాన కార్యక్రమలు చేపట్టడం జరిగిందన్నారు వారిని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, నాగిరెడ్డి జోగారాజు, పి.ఎన్.ఆర్, రంగారావు, రామనరెడ్డి, ఫజులుద్దీన్, గణేష్, ప్రభాకర్, హాదితుల్లా, ఖాసీం, చెన్నారెడ్డి మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరోనా సోకిందని చచ్చిపోమన్నారని గాయని ఆవేదన



బేబీ డాల్ (సన్నీలియోన్‌- రాగిణి ఎంఎంఎస్ 2) ఫేం .. ప్రముఖ గాయని కనికా కపూర్ కి కరోనా సోకినా దానిని లెక్క చేయక ఓ ఈవెంట్లో ప్రదర్శన ఇవ్వడం అప్పట్లో కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ వేడుకలో పాల్గొన్న సెలబ్రిటీలంతా ఆస్పత్రులకు పరుగులు పెట్టి కరోనా సోకిందో లేదో చెక్ చేయించుకోవడంతో కనిక చేసిన పనికి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయితే కరోనా సోకడం కంటే ఆ తర్వాత తాను ఎదుర్కొన్న విమర్శల వల్లనే ఎక్కువ బాధపడ్డానని కనిక తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. బేబీ డాల్ (రాగిణి ఎంఎంఎస్ 2).. లవ్లీ (హ్యాపీ న్యూ ఇయర్) గాయని కనిక ఈ ఏడాది మార్చిలో కోవిడ్19 సోకిన అనంతరం తన అనుభవం గురించి మీడియాతో ముచ్చటిస్తూ సంచలన విషయాల్ని బయటపెట్టారు. “అప్పట్లో కరోనా సోకినా.. నేను ఆసుపత్రికి చేరుకునే సమయానికి నాకు ఆరోగ్యం బాగానే ఉంది. ఆసుపత్రిలో నా పరీక్షలు సానుకూలంగా ఉన్నాయి. బహుశా అప్పటికి నేను లక్షణరహితంగా మారిపోయాను. నాకు తెలియదు. వైద్యులు నాపై చాలా పరీక్షలు నిర్వహించారు. నేను 3 కిలోలు బరువు తగ్గాను. ఆకలి తగ్గి.. జుట్టు రాలింది. రుచి స్వభావం తగ్గి కొంతకాలం వాసనను కోల్పోయాను. నాకు విటమిన్లు ఇచ్చి ట్రీట్ చేశారు. పక్షం రోజుల తరువాత పూర్తిగా నయమైపోయి నేను ఇంట్లో ఉన్నాను. అయితే నేను ఆ దశలో మానసికంగా తీవ్రంగా కలత చెందాను. ప్రజలు నా చుట్టూ ఉంటే భయపడకుండా ఉ ండేందుకు కొంత సమయం పట్టింది ” అని కనికా చెప్పారు. ప్రాణాంతక వైరల్ ఇన్ఫెక్షన్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాయని కనికా అప్పట్లో సోషల్ మీడియాలో చాలా విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఆమె కుటుంబం పిల్లలు కూడా ఆమె అనారోగ్యం తీవ్రతను భరించారు. ఆమెను మరింత బాధపెట్టిన విషయం ఏమిటో ప్రశ్నిస్తే... తనపై విద్వేషంతో చనిపోవాలని కొందరు నెటిజనులు కోరారని వెల్లడించారు. “నా పెద్ద ఉమ్మడి కుటుంబం విషయంలో ఏం జరిగిందో చూస్తే ఆశ్చర్యం అనిపించింది. ప్రతిఒక్కరికీ వారి పొరుగువారి నుండి.. వారి ఫ్రెండ్ సర్కిల్స్ నుండి చాలా ద్వేషం పెట్రేగింది. అనారోగ్యంపై ఎవరూ ప్రశ్నించలేదు. ఈ పరిస్థితిలో సముదాయించే వ్యక్తి కూడా లేడు. ఆ దశలో నా కుటుంబం తప్ప మరెవరూ నా కోసం ముందుకు రాలేదు. ఇది చాలా పెద్ద మేలుకొలుపు అభ్యాసం. ప్రజలు నిజం తెలుసుకోవడానికి కూడా ప్రయత్నించకుండా వ్యవహరించారు. నన్ను తిట్టారు. చనిపోవాలని కోరారు ” అని తీవ్ర ఆవేదనతో వెల్లడించారు. కనికా ఇటీవల తన టీనేజ్ పిల్లలతో లండన్ లో కొన్ని నెలలు గడిపారు. తనకు ఇద్దరు కుమార్తెలు. ఆమె ఈ సంవత్సరం జూలైలో కొంతకాలం యునైటెడ్ కింగ్ డమ్ కి వెళ్లి ఇటీవలే ముంబైకి తిరిగి వచ్చారు. తన పిల్లలను తిరిగి యుకెలో వదిలివేయడం తప్ప ఆమెకు వేరే మార్గం లేదని అనిపించిందట ఒకానొక సమయంలో. “తన పిల్లలను భారతదేశానికి వెళ్లడానికి అనుమతించలేదు. వారు బ్రిటిష్ పౌరులు. అది కష్టమైనదే. కానీ పని ప్రారంభించడానికి నేను తిరిగి భారతదేశానికి రావలసి వచ్చింది. వారిని ఇక్కడికి తీసుకురావడానికి నేను కుటుంబం నుండి అనుమతి పొందలేదు. ఇటీవల కొన్నేళ్లలో పాఠశాలలో వారి ముఖ్యమైన రోజుల కోసం నేను నిరంతరం లండన్ కు వెళ్లాను. వారికి అవసరమైన ప్రతిదీ అందించాను. నేను కోవిడ్19 తో పోరాడినప్పుడు మేము రెండు వేర్వేరు దేశాలలో ఉన్నాము. ఆ సమయంలో ఎంతో కఠినమైన దినాల్ని ఎదుర్కొన్నాం. నేను నిస్సహాయురాలినే అయ్యాను. ఆపై నేను ఏదో ఒకవిధంగా దాన్ని అధిగమించాను. నేను వీడియో కాల్స్ ద్వారా నా పిల్లలను పెంచుతున్నాను. మైళ్ళ దూరంలో ఉండిపోయినా నేను వారి కోసం ప్రతిదీ చేస్తున్నాను అని వెల్లడించారు.

# న్యూ ఇయర్‌లో తొలి హిట్ రవితేజ ఇస్తాడా?



రవితేజ తెలుగు తెరపైకి రావడమే ఒక ఉప్పెనలా వచ్చాడు. తన ఎనర్జీతో కథలను కదనుతొక్కించాడు .. పాత్రలను పరిగెత్తించాడు. ఊపు .. ఉత్సాహం ఆయన డైలాగ్స్ లో వినిపించడమే కాదు .. ఆయన పాటల్లోను కనిపించేవి. ఆయనలోని ఆ జోష్ కి మాస్ ఆడియన్స్ ఫిదా అయ్యారు. ఆ క్షణమే ఆయన అభిమానులుగా మారిపోయారు. వరుస అవకాశాలు .. వాటి వెనకే వినయంగా నడిచొచ్చిన విజయాలు రవితేజను స్టార్ హీరోగా నిలబెట్టేశాయి. తనకి హిట్ ఇచ్చిన దర్శకులతో మళ్లీ మళ్లీ కలిసి పనిచేయడం రవితేజకి అలవాటు. గోపీచంద్ మలినేనితో మూడో సినిమాను చేస్తుండటమే అందుకు నిలువెత్తు నిదర్శనం. ఈ ఇద్దరి కాంబినేషన్లో రూపొందిన ఆ చిత్రం పేరే ‘క్రాక్’. రవితేజ తన సినిమాల్లోని సందడికి .. అల్లరికి .. హడావిడికి టైటిల్ అద్దం పట్టేలా చూసుకుంటాడు. అంతేకాదు దాదాపుగా టైటిల్ క్యాచీగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాడు. ఈ సారి కూడా ఆయన అదే పద్ధతిని ఫాలో అయ్యాడు. గోపీచంద్ మలినేనితో కలిసి పూర్తి వినోదభరితంగా ‘క్రాక్’ సినిమాను చేశాడు. ఈ సినిమాలో ఆయన సరసన కథానాయికగా శ్రుతిహాసన్ అలరించనుంది. ‘బలుపు’ తరువాత ఆమె రవితేజ జోడీగా చేసిన సినిమా ఇది. అప్పట్లో తమకి ‘బలుపు’తో హిట్ ఇచ్చిన గోపీచంద్ మలినేని ఈ సారి కూడా హిట్ ఇస్తాడనే నమ్మకంతో శ్రుతి హాసన్ ఉంది. తెలుగులో చాలా గ్యాప్ తరువాత చేసిన శ్రుతి హాసన్‌కి ఇప్పుడు ఒక భారీ హిట్ పడవలసిన అవసరం ఉంది. యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మితమైన ఈ సినిమాలో రవితేజ కొత్తగా కనిపించనున్నాడు. తన మార్కు ఎనర్జీని చూపించనున్నాడు. ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయనున్నట్టుగా ప్రకటించారు. గతంలో రవితేజ – గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వచ్చిన ‘డాన్ శీను’ .. ‘బలుపు’ సినిమాలు మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి .. వాళ్ల చేతులమీదుగా విజయాలను అందుకున్నాయి. అందువలన ఈ సారి ‘క్రాక్’ తో ఈ ఇద్దరికీ హ్యాట్రిక్ హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు అభిమానుల మాటగానే కాదు ఇండస్ట్రీలోను వినిపిస్తున్నాయి. అయితే ఇటు రవితేజకు .. అటు గోపీచంద్ మలినేనికి కొంతకాలంగా హిట్లు లేవు. ముఖ్యంగా రవితేజ వరుస పరాజయాలతో విసిగిపోయి ఉన్నాడు. అందువలన ఈ సారి తప్పకుండా హిట్ కొట్టాలనీ .. అదీ సంక్రాంతి బరిలోనే జరగాలనే పట్టుదలతో ఈ ఇద్దరూ ఉన్నారు. ఒకరకంగా ఇది సాహసోపేతమైన నిర్ణయమే. క్రితం ఏడాది వరకూ సంక్రాంతి అంటే థియేటర్లను ‘కామధేనువు’గా మార్చే పండుగే. పెద్ద హీరోల సినిమాలు రెండు మూడు ఒకేసారి విడుదలైనా వసూళ్లకు ఢోకా ఉండదనే ఒక భరోసా ఉండేది .. కానీ ఈ సారి పరిస్థితి వేరు. తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకూ థియేటర్లు పూర్తిస్థాయిలో తెరుచుకోలేదు. సంక్రాంతికి థియేటర్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు. ఈ విషయంలో ఇంకా అనుమానం .. అయోమయం నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సినిమా ధైర్యంగా రంగంలోకి దిగుతుండటం విశేషమే. రవితేజకి .. గోపీచంద్ మలినేనికి ఈ సినిమాతో హ్యాట్రిక్ హిట్ పడితే మంచిదే! ఈ సినిమాతో వీరు కొత్త సంవత్సరంలో తొలి హిట్ కి శ్రీకారం చుడితే మరీ మంచిదే!


# మూగ నోము ఏల అందాల బాలా?





టాలీవుడ్ నటీమణుల్లో ప్రయోగాత్మకత అంతకంతకు పెరుగుతోందా? క్లాసిక్ డేస్ నటీమణుల్లా తమని తాము నిరూపించుకోవాలన్న పంతంతో ఉన్నారా? అంటే అవుననే తాజా సన్నివేశం చెబుతోంది. సావిత్రి.. భానుమతి.. శ్రీదేవి.. భానుప్రియలా తమకు కూడా ఐడెంటిటీ కావాలని అనుకుంటున్నారు. రొటీన్ గ్లామరస్ పాత్రల కంటే వైవిధ్యమైన నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్ని ఎంపిక చేసుకుంటున్నారు. ఇక ఇటీవల మూగ బదిర (మ్యూట్) పాత్రలపై మన కథానాయికలు మనసు పారేసుకోవడం హాట్ టాపిక్ గా మారింది. టాలీవుడ్ అగ్ర నాయికలు ఇటీవల ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యంగా మ్యూట్ క్యారెక్టర్స్ ప్లే చేస్తున్నారు. టాలీవుడ్ లో తాజా ధోరణి ఆశ్చర్యపరుస్తోంది. వీరంతా వికలాంగుల పాత్రలు పోషించడానికి ఆసక్తి చూపుతున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందడమే గాక.. పురస్కారాలను కొట్టేయాలన్న తపన కూడా మన భామల్లో పెరిగింది. అందుకే అలాంటి పాత్రల కోసం చూస్తున్నారు. ఇటీవల విడుదలైన నిశ్శబ్ధంలో అనుష్క మూగ యువతిగా నటించింది. ఆమె ఈ చిత్రంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తన నటనకు చక్కని పేరొచ్చింది. సీనియర్ బ్యూటీ శ్రియా శరణ్ కూడా అదే చేస్తున్నారు. గమనం అనే ఆంథాలజీ చిత్రంలో శ్రియా మూగ విలేజీ అమ్మాయిగా నటిస్తోంది. సుజన రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ట్రైలర్ ఇటీవల విడుదలైంది. తాజా సమాచారం ప్రకారం అక్కినేని కోడలు సమంత కూడా మూగ అమ్మాయి పాత్రలో నటించనున్నారని తెలుస్తోంది. అశ్విన్ శరవణన్ దర్శకత్వం వహించబోయే హర్రర్ చిత్రంలో సమంత అక్కినేని మ్యూట్ గర్ల్ గా కనిపించనుంది. సామ్ ఇంతకుముందు ఓ బేబి చిత్రంలో వృద్ధురాలి పాత్రతో మెప్పించిన సంగతి తెలిసిందే. ఓ బేబిలో తన నటనకు గొప్ప పేరొచ్చింది. మరోసారి మూగ యువతిగా ప్రయోగాత్మక పాత్రలో నటించి మెప్పించేందుకు తపిస్తున్నారట.


# ఆహా అనిపించేలా సరికొత్త ఫాంటసీ థ్రిల్లర్..?




బిఫోర్ కరోనా.. ఆఫ్టర్ కరోనా! సినిమా వీక్షణ పద్ధతి మారిపోయింది. థియేటర్లకు వెళ్లి సినిమాలు చూసినా కానీ ఓటీటీ సౌలభ్యం ఏమిటో ఇప్పటికే జనాలకు అర్థమైంది. అందువల్ల ఈ వేదికకు ఆదరణ కరువవ్వదు అన్న విశ్లేషణ సాగుతోంది. సరిగ్గా ఇదే ఆలోచనతో చాలామంది సొంత ఓటీటీల నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నారు. టాలీవుడ్‌లో తొలిగా అల్లు బాస్ అరవింద్ డేర్ స్టెప్ సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆయన ఆహా-తెలుగు ప్రారంభించి సంచలనం సృష్టించారు. తెలుగు డిజిటల్ ప్లాట్ ఫామ్ ఆహా నెమ్మదిగా జనంపై ప్రభావం చూపుతోంది. ఇటీవలి కొన్ని ఒరిజినల్ షోస్ సినిమాలకు మంచి స్పందన లభిస్తోంది. వీక్షకుల సంఖ్య ఇటీవలి కాలంలో అంతకంతకు పెరుగుతోంది. కంటెంట్ పరంగా వైవిధ్యం చూపించగలిగితే ఇంతకుమించి సక్సెస్ సాధ్యమని భావించిన ఆహా టీమ్ మునుముందు మరిన్ని రంజైన కార్యక్రమాల్ని ఒరిజినల్ సినిమాల్ని ప్లాన్ చేస్తోందట. ఆహా కోసం ప్రత్యేకంగా ఫాంటసీ థ్రిల్లర్‌లను నిర్మించే ప్లాన్ లో ఉందిట. నెట్ ఫ్లిక్స్ లీలా ఫేం పవన్ కుమార్ ను లాక్ చేసి స్క్రిప్టును పూర్తి స్థాయిలో సిద్ధం చేశారు. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ ఫాంటసీ థ్రిల్లర్ లో అమలా పాల్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ ఫాంటసీ థ్రిల్లర్ వివరాలను ఆహా త్వరలో ప్రకటించనుంది. ఇది వచ్చే ఏడాది నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది. నెట్ ఫ్లిక్స్ కోసం లీలా పేరుతో పెద్ద బడ్జెట్ వెబ్ సిరీస్ కు పవన్ దర్శకత్వం వహించారు. దీపా మెహతా- శంకర్ రామన్ లతో కలిసి వెబ్ సిరీస్ దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆహా పేరుతో మంచి ఆఫర్ దక్కింది.

# ‘స్వైప్ లెఫ్ట్ ఫర్ న్యూడ్స్’ అంటూ షాక్ ఇచ్చిన రెజీనా..!

‘శివ మనసులో శృతి’ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది రెజీనా కసాండ్రా. ‘రొటీన్ లవ్ స్టోరీ’ ‘పిల్లా నువ్వు లేని జీవితం’ ‘సుబ్రమణ్యం ఫర్ సేల్’ వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది. స్టార్ హీరోయిన్ అనిపించుకోక పోయినా తన అందచందాలతో కొన్నేళ్ల పాటు కుర్రకారుని ఎంటర్టైన్ చేస్తూ వస్తోంది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ రెగ్యులర్ గా అప్డేట్స్ ఇస్తుంది. నిన్న (డిసెంబర్ 13) తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ థ్యాంక్స్ చెప్తూ ఓ ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది. బర్త్ డే నాడు ఎంతో ప్రేమను కనబరిచిన మీకు నా కృతజ్ఞతలు.. అయితే చాలా మందికి నేను సమాధానం ఇవ్వలేక పోతున్నందుకు చాలా బాధగా ఉందని వెల్లడిస్తూ ఇన్స్టాగ్రామ్ లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఫస్ట్ ఫోటో పై ‘స్వైప్ లెఫ్ట్ ఫర్ న్యూడ్స్’ అనే క్యాప్షన్ రాసి పెట్టింది. దీంతో ఫొటోను ఎడమ చేతి వైపుకి స్వైప్ చేస్తే ఏవో పిక్స్ ఉంటాయని ఆశగా చూసిన వారు మాత్రం నిరాశకు గురయ్యారు. ఎందుకంటే పక్కన ఉ ంది రెజీనా చిన్నప్పటి ఫొటోలు. ఇందులో రెజీనా స్మైల్ ఇస్తూ క్యూట్ గా ఉంది. ప్రస్తుతం ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# సడెన్‌గా పాలకొల్లు వెళ్లిన అల్లు అర్జున్.. ఎందుకు?



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సడెన్‌గా ఏపీలోని ఓ పట్టణానికి వెళ్లాడు. ఆయన ఎందుకు వెళ్లాడు? ఏంటి కథ అనేది టాలీవుడ్ లో ఆసక్తిగా మారింది. అయితే బన్నీ వెళ్లింది తన దగ్గరి ఫ్రెండ్ పరామర్శకని తెలిసింది. హీరో అల్లు అర్జున్ తాజాగా పాలకొల్లుకు వెళ్లారు. విమానంలో రాజమండ్రి వెళ్లిన బన్నీ అక్కడి నుంచి బైరోడ్ లో పాలకొల్లుకు చేరుకున్నారు. అల్లు అర్జున్ కు సన్నిహితుడైన బన్నీ వాసు సోదరుడు ఇటీవల మరణించారు. కరోనా తగ్గాక ఊపిరితిత్తుల సమస్య రావడంతో ఆయన మరణించారు. దీంతో బన్నీ వాసును పరామర్శించడానికి స్వయంగా అల్లు అర్జున్ వెళ్లడం విశేషం. అల్లు అర్జున్ కు బన్నీ వాసుకు మంచి స్నేహం ఉంది. గీతా ఆర్ట్స్ గీతా2 ఆర్ట్స్ బాధ్యతలు అన్నీ బన్నీ వాస్ చూస్తుంటారు. అల్లు అర్జున్ వ్యవహారాలను కూడా ఇదే బన్నీ వాసు పర్యవేక్షిస్తారు. సో తన సన్నిహితుడి అన్న మరణంతో అక్కడే ఉన్న బన్నీ వాసును అల్లు అర్జున్ స్వయంగా పాలకొల్లు వెళ్లి పరామర్శించడం విశేషం. సాయంత్రం తిరిగి హైదరాబాద్ కు అల్లు అర్జున్ వచ్చేశాడు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com